విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665
గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 196 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | ఆదివారం 11 ఆగష్టు 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 196 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 11 SUNDAY AUGUST 2024 | PAGES : 8 | Rs :2-00

# ప్రైవేటు స్కూళ్లలో ఈడబ్ల్యూఎస్ కోటా-సుప్రీంకోర్టు కీలక ఆదేశం..

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా విద్య హక్కు చట్టం అమల్లోకి వచ్చినా ప్రైవేటు స్కూళ్లలో పేద విద్యార్థులకు సీట్లు కేటాయించేందుకు పలు చోట్ల నిరాకరిస్తున్న పరిస్థితులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూల్లకు కిలోమీటర్ దూరంలో ఉన్న ప్రైవేటు స్కూళ్లు ఇలా విద్యా హక్కు చట్టం కింద 25 శాతం ఉచిత సీట్లు ఇవ్వాల్సిన అవసరం లేదంటూ జారీ చేసిన ఉత్తర్వులు కలకలం రేపాయి. దీనిపై స్పందించిన బోంబే హైకోర్టు ఈ ఉత్తర్వుల్ని కొట్టేసింది. దీన్ని తాజాగా సుప్రీంకోర్టు సమర్థించింది. సీజేఐ డీవై చంద్రహుద్, న్యాయమూర్తులు జేబీ పార్దివాలా, మనోజ్ మిశ్రాతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం..ప్రైవేటు స్కూళ్ల అసోసియేషన్ తరఫున దాఖలైన పిటిషన్ పై విచారణ జరిపింది. ఇందులో దేశంలో వివిధ హైకోర్టులో వేర్వేరు ఉత్తర్వులు ఇస్తున్నాయని పిటిషనర్ తరఫున న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదించారు. విచారణ సందర్భంగా పేద విద్యార్థులు ఉత్తమ ప్రైవేటు స్కూళ్లలో చదువుకునేందుకు అర్హత ఉందని సీజే చంద్రచూడ్ తెలిపారు. సదుపాయాలు, మంచి విద్య అందకపోయినా ప్రభుత్వ స్కూళ్లలోనే వారు చదువుకోవాలా అని సీజే ప్రశ్నించారు. తన బాల్యంలో మరాఠీ మీడియం స్కూల్లోనే చదువుకున్నానని, అక్కడ మంచి విద్య, సదుపాయాలు అందడం వల్లే తాను ఆ తర్వాత ఢిల్లీ వర్సిటీకి ఉన్నత చదువుల కోసం వచ్చినా అక్కడ




ఈశాన్య భారత విద్యార్థులతో మమేకం కాగలిగి భారత దేశమంటే ఏంటో అర్థం చేసుకోగలిగానని సీజే చంద్రచూడ్ వెల్లడించారు. లేకపోతే ఈశాన్య భారతం అంటే ఏంటో ఎలా తెలుస్తుందన్నారు. కాబట్టి పేద విద్యార్థులకు చిన్నతనంలో మంచి విద్య అందాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రైవేటు స్కూళ్లలో ఈడబ్ల్యూఎస్ కోటా అమలు చేయాలని ఆదేశిస్తూ దీనికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను తోసిపుచ్చారు.

# కేంద్ర క్యాబినెట్ కార్యదర్శిగా టీవీ సోమనాథన్

దిల్లీ: కేంద్ర క్యాబినెట్ కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి టీవీ సోమనాథన్ నియమితులయ్యారు. రాజీవ్ గౌబా స్థానంలో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. 2024 ఆగస్టు 30 నుంచి రెండేళ్లపాటు ఆయన పదవిలో కొనసాగనున్నారు. క్యాబినెట్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించే వరకు ఆయన్ను క్యాబినెట్ సెక్రటేరియట్‌లో 'ఆఫీసర్ ఆన్ స్పెషల్



డ్యూటీ'గా నియమిస్తూ.. అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. 1987 బ్యాచ్ తమిళనాడు క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి సోమనాథన్.. ప్రస్తుతం కేంద్ర ఆర్థిక కార్యదర్శిగా ఉన్నారు. రాజీవ్ గౌబా పదవీకాలాన్ని ఇప్పటివరకు మూడుసార్లు పొడిగించారు.

# గుంటూరులో భారీగా గంజాయి స్వాధీనం.. ఐదుగురి అరెస్ట్



గుంటూరు: గుంటూరు జిల్లాలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు భారీగా గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మంగళగిరి మండలం కాజా టోల్ గేట్ వద్ద సెబ్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో విశాఖ నుంచి తమిళనాడుకి రెండు కార్లలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న వాహనాల్ని పోలీసులు సీజ్ చేశారు. ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకుని, వీరి వద్ద నుంచి 230 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడులోని వివిధ ప్రాంతాలకు చెందిన ఐదుగురు వ్యక్తులు గత కొంతకాలంగా విశాఖ నుంచి గంజాయి తీసుకొస్తున్నట్లు సెబ్ అధికారులు తెలిపారు. శనివారం తమకు గంజాయి తరలిస్తున్నట్లు పక్కా సమాచారం అందడంతో దాడులు నిర్వహించినట్టు చెప్పారు.

# ఆకర్షణీయ డిపాజిట్ పథకాలు తేవాలి.. బ్యాంకులకు నిర్మలా సీతారామన్ సూచన

దిల్లీ: బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గుతున్న వేళ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకులకు కీలక సూచన చేశారు. ప్రజల నుంచి డిపాజిట్లను ఆకర్షించడానికి వినూత్న ఉత్పత్తులను తీసుకురావాలని సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బోర్డు సమావేశం అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. రుణాలకు, డిపాజిట్లకు సమతూకం ఉండాలన్నారు. డిపాజిట్ల సేకరణ విషయంపై బ్యాంకులు దృష్టి సారించాలని నిర్మలా సీతారామన్ అన్నారు. తద్వారా వచ్చిన నిధులను అవసరమైన వారికి రుణాలుగా



సమకూర్చాలన్నారు. అప్పుడే డిపాజిట్లకు, రుణాలకు మధ్య ఉన్న అంతరం తగ్గుతుందన్నారు. ఇందులో భాగంగా వినూత్న, ఆకర్షణీయ డిపాజిట్ పథకాలను తీసుకురావాలని బ్యాంకులకు సూచించారు. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ సైతం దీనిపై మాట్లాడారు. వడ్డీ రేట్లను డీ రెగ్యులేట్ చేశామని, బ్యాంకులు సొంతంగా డిపాజిట్లను పెంచుకోవడానికి రేట్లను పెంచుకునే వెసులుబాటు ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో బ్యాంకులకు ఆ స్వేచ్ఛ ఉందన్నారు. ఇటీవల ఆర్‌బీఐ ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాల వెల్లడి సందర్భంలోనూ డిపాజిట్ల అంశాన్ని ప్రస్తావించిన సంగతి తెలిసిందే.

# మాజీ మంత్రి రోజా సంచలన నిర్ణయం!



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో రోజా మాట్లాడిన మాట్లాడకపోయినా సంచలనమే. ప్రస్తుతం గత ఎన్నికల ఓటమితో సైలెంట్ గా తన పని తాను చేసుకోబోతున్న రోజా పైన ఆసక్తికర చర్చ జరుగుతుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు పైన, లోకేష్ పైన, పవన్ కళ్యాణ్ పైన నోరు పారేసుకున్న రోజా ప్రస్తుతం పార్టీ అధికారంలో లేకపోవడంతో రోజా సైలెంట్ అయ్యారు. అలాగే నగరి నియోజకవర్గంలో రోజా ఓటమిపాలు కావడంతో ఆమె పొలిటికల్ కెరీర్ **(మిగతా 3 వ పేజీలో)**



# మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జుతో జైశంకర్ భేటీ

న్యూఢిల్లీ : మాల్దీవుల పర్యటనలో ఉన్న భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్.. ఆ దేశ అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారిద్దరూ అనేక అంశాలపై చర్చలు జరిపారు. మూడు రోజులపర్యటనలో భాగంగా ఆగస్టు 11వరకు అక్కడే ఉండనున్న ఆయన.. ఇరు దేశాల ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నారు. చివరిసారిగా 2023 జనవరిలో జైశంకర్ అక్కడ పర్యటించిన విషయం తెలిసిందే. భేటీకి సంబంధించి 'ఎక్స్'లో స్పందించిన జైశంకర్.. అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ ముయిజ్జుతో భేటీ కావడం విశేషమన్న ఆయన.. భారత ప్రధాని మోదీ తరఫున శుభాకాంక్షలు తెలియజేసినట్లు వివరించారు. తమ ప్రజలు, ఈ ప్రాంత ప్రయోజనాల కోసం భారత్-మాల్దీవుల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయన్నారు. అనంతరం ముయిజ్జు మాట్లాడుతూ.. తమ మిత్రదేశాల్లో భారత్ ఎల్లప్పుడూ ఉంటుందని.. మాల్దీవులకు అవసరమైనప్పుడల్లా సహాయాన్ని అందిస్తుందని అన్నారు.




# విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికలో కొత్త ట్విస్ట్ - గెలుపు ఖాయమా..!!

విశాఖపట్నం: విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వైసీపీ తమకు ఉన్న సంఖ్యా బలంతో గెలుపు ఖాయమని ధీమాగా ఉంది. తాజాగా చంద్రబాబు పార్టీ నేతలతో ఎమ్మెల్సీ ఎన్నిక పైన సమీక్ష చేసారు. కానీ, పోటీ పైన తుది నిర్ణయం తీసుకోలేదు. పోటీకి దిగే అంశం పైన కూటమి నేతల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే సమయంలో బొత్సా ఈ నెల12న తన నామినేషన్ దాఖలు చేసేందుకు సిద్దమయ్యారు.

**ఎన్నికల వ్యూహాలు:** వైసీపీ సంఖ్య పరంగా విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు పైన ఆశలు పెట్టుకుంది. దాదాపు మూడు వందలకు పైగా ఓట్లు వైసీపికి **(మిగతా 3 వ పేజీలో)**

# జూ.డాక్టర్ హంతకుడిని ఉరితీయడానికి వెనుకాడం

న్యూఢిల్లీ : పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతాలో జరిగిన పీజీ శిక్షణ డాక్టర్ హత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. నగరంలోని ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజ్ అండ్ హస్పిటల్‌లో ఈ ఘటన చోటు చేసుకొంది. దీనిపై సీఎం మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. అవసరమైతే హంతకుడికి ఉరి శిక్ష వేయించడానికి కూడా తమ ప్రభుత్వం వెనుకాడదని పేర్కొన్నారు. దీనిని ఓ దురదృష్టకర ఘటనగా ఆమె అభివర్ణించారు. బాధితురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చి తగిన చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు."ఈ కేసు విచారణను ఫాస్ట్ ట్రాక్ కోర్టులో నిర్వహించాలని అధికారులకు సూచిస్తున్నా. హంతకుడికి కచ్చితంగా కఠిన శిక్ష పడాలి. ఇప్పుడు ఆందోళన చేస్తున్నవారికి రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం లేకపోతే కచ్చితంగా ఇతర లాఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీని ఆశ్రయించొచ్చు. ఎటువంటి ఇబ్బంది లేదు. ఏరకంగా అయినా సరే హంతకుడికి కఠిన శిక్షపడాలి. నిరసన తెలుపుతున్న డాక్టర్లు పేషంట్లకు చికిత్సను అందించాలి. మాకు ఎలా బాధ్యత ఉంటుందో.. ఆస్పత్రి సూపరింటెం డెంట్‌కు కూడా అంతే బాధ్యత ఉంటుంది. అవసరమైతే వారి నిర్లక్ష్యంపై కూడా దర్యాప్తు చేపడతాం" అని పేర్కొన్నారు. ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తు చేపట్టాలని ప్రతిపక్ష భాజపా డిమాండ్ చేసింది. పార్టీ ప్రతినిధి అగ్నిమిత్ర పౌల్ మాట్లాడుతూ ఆమెపై అత్యాచారం చేసి.. ఆపై హత్య చేశారన్నారు. సీబీఐ దర్యాప్తునకు డిమాండ్ చేస్తున్నామన్నారు.

**ఒకరి అరెస్టు..:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఓ జూనియర్ వైద్యురాలు దారుణ హత్యకు గురయ్యారు. ఆమెపై లైంగిక



దాడి చోటుచేసుకున్నట్లు ప్రాథమిక శవపరీక్షలో నిర్ధారణ అయింది. పోస్ట్ గ్రాడ్యుయేషన్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆ జూనియర్ వైద్యురాలు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గురువారం రాత్రి విధుల్లో ఉన్నారు. శుక్రవారం ఉదయం ఆసుపత్రి సెమినార్ హాలులో అర్ధనగ్న స్థితిలో శవమై కనిపించారు. ఆమె మర్మాంగాలు, నోరు, కళ్ల నుంచి రక్తస్రావం జరిగినట్లు శవపరీక్షలో తేలింది. శరీరంపై వివిధ చోట్ల గాయాలు కనిపించాయి. శుక్రవారం తెల్లవారుజామున 3-6 గంటల మధ్య ఆమె హత్యకు గురై ఉండొచ్చని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఈ కేసుకు సంబంధం ఉందన్న అనుమానంతో ఇప్పటికే ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. అతడు ఆస్పత్రిలోని అన్ని విభాగాల్లో స్వేచ్ఛగా తిరిగినట్లు పోలీసులు గుర్తించారు. పైగా ఆస్పత్రితో సదరు వ్యక్తికి ఏ సంబంధం లేదు. అతడి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉందని పోలీసులు పేర్కొన్నారు. అతడు నేరంలో పాల్గొన్నట్లు అనుమానాలున్నాయి"అని పోలీసు అధికారులు పీటీఐ వార్త సంస్థకు వెల్లడించారు.



# ప్రజల తరపున మరింత దృఢంగా పోరాడతా

రాంచీ: ప్రజలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతానని ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌పేర్కొన్నారు. శుక్రవారం తన పుట్టినరోజును పురస్కరించుకొని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. తాను జైలు నుంచి విడుదలయ్యే సమయంలో ఆయన చేతిపై వేసిన ఖైదీ గుర్తు ఫొటోను ఎక్స్‌లో పంచుకున్నారు. దానిని ప్రస్తుతం ప్రజాస్వా మ్యం ఎదుర్కొంటున్న సవాళ్లకు చిహ్నంగా అభివర్ణిం చారు."ఈ రోజు నా పుట్టిన రోజు. ఇటీవల జైలు నుంచి విడు దలైనప్పుడు నాపై వేసిన ఈ గుర్తు నాది మా త్రమే కాదు. దేశ ప్రజలందరిది. ప్రస్తుతం మన ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సవాళ్లకు ఇది చిహ్నం. ఎలాంటి ఫిర్యాదులు, సాక్ష్యాధారాలు లేకుండా ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని 150 రోజులు జైల్లో ఉంచారు. ఇక సామాన్య గిరిజనులు, దళితులు, అణగారిన వర్గాల ప్రజల విషయంలో ఏవిధంగా వ్యవహ రిస్తారో అర్థమవుతోంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ రోజు నుంచి అన్నివర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడాలని మరింత ధృఢంగా సంకల్పించుకున్నట్లు సోరెన్ తెలిపారు. కులం, మతం, రంగు, వస్త్రధారణ వల్ల సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల తరపున పోరాడతానని తెలిపారు. అందరికీ సమన్యాయం, హక్కులు ఉండే సమాజాన్ని నిర్మించుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఝార్ఖండ్ ముక్తిమోర్చ కార్యనిర్వాహక అధ్యక్షుడు హేమంత్ సోరెన్‌ను ఈ ఏడాది జనవరి 31న ఈడీ అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి ఆయన బిర్సాముండా జైల్లో ఉన్నారు. ఈ సమయంలో జేఎంఎం పార్టీ నేత చంపయీ సోరెన్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. కాగా జూన్ 28న ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. 5 నెలల తర్వాత జులై 4న ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## చెదిరిన స్వప్నం

భారత్ బంగారు కల నెరవేరడానికి మరికొన్ని గంటల దూరంలో మాత్రమే ఉన్నామని మన క్రీడాభిమానులు ఉత్కంఠతో వేచిచూస్తున్న వేళ హఠాత్తుగా అంతా తలకిందులైంది. రెజ్లింగ్‌లో ఒకేరోజు దిగ్గజ క్రీడాకారిణులనదగ్గ ముగ్గురిని అవలీలగా జయించి, చరిత్ర సృష్టించి బుధవారం పతాక శీర్షికలకెక్కిన మన రెజ్లింగ్ స్టార్ వినేశ్ ఫోగాట్‌పై చివరాఖరిలో అనర్హత వేటు పడింది. అంతర్జాతీయ క్రీడలు బహు చిత్రమైనవి. ఎవరి అంచనాలకూ అందనివి. ప్రపంచ శిఖరాగ్రంపై ఎవరినైనా ప్రతిష్ఠించగలవు... అధఃపాతాళానికి తొక్కి నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయేలా కూడా చేయగలవు. కేవలం 24 గంటల వ్యవధిలో పరస్పర విరుద్ధమైన ఈ రెండు అనుభవాలనూ వినేశ్ చవిచూడాల్సివచ్చింది. క్రీడారంగంలో దేశాల మధ్య ఆరోగ్యకరమైన పోటీని పెంచటానికీ.., స్ఫూర్తి రగల్చడానికీ ఉద్దేశించిన ఇలాంటి సందర్భాల్లో ముందంజలో నిలిచి మాతృదేశానికి మరిచిపోలేని విజయాన్నందించాలని క్రీడాకారులంతా తపిస్తారు. తమ తమ నైపుణ్యాలకు పదునుపెట్టుకుంటారు. నిజానికి ఇలాంటి వారందరికీ వినేశ్ తలమానికమైనది. ప్రధాని చెప్పినట్టు సవాళ్లకు ఎదు రొడ్డి పోరాడే స్వభావం ఆమెది. ఒక్క రెజ్లింగ్‌లో మాత్రమే కాదు... దశాబ్దాలుగా దేశ క్రీడా రంగాన్ని పట్టిపీడిస్తున్న లింగ వివక్షపైనా, లైంగిక వేధింపులపైనా సివంగిలా తిరగబడిన చరిత్ర ఆమెది. తోటి క్రీడాకారిణులకు ఎదురవుతున్న లైంగిక హింసపై నిరుడు దాదాపు నెలన్నరపాటు ఢిల్లీ వీధుల్లో పోరాడి... అరెస్టులూ, అవమానాలూ, లాఠీ దెబ్బలూ, చంపేస్తామన్న బెదిరింపులూ సహిస్తూ భరిస్తూ మొక్కవోని ఉక్కు సంకల్పాన్ని ప్రదర్శించింది. ఆటల బరిలోనే కాదు... తేడా వస్తే అధికార మదంపైనా పోరాడతానన్న సందేశం పంపింది. ఒక దశలో ఇతర క్రీడాకారులతోపాటు తనకొచ్చిన అవార్డులన్నీ వెనక్కివ్వాలని, పతకాలను గంగానదిలో పడేయాలని నిర్ణయించుకుంది. ఏ రంగంలోనైనా మహిళలు రాణించడమంటే అంత సులువేం కాదు. గడప లోపలే కాదు, వెలుపల సైతం అడుగడుగునా అవరోధాలూ, అడ్డంకులూ ఉంటాయి. క్రీడారంగంలో ఇవి మరిన్ని రెట్లు అధికం. సమస్యలను ఎదుర్కొనటంతో పాటు అవి కలిగించే భావోద్వేగాలను అధిగమించి, గాయపడిన మనసును ఓదార్చుకుంటూ తాను ఎంచుకున్న క్రీడాంశంలో ఏకాగ్రత సాధించి నైపుణ్యాన్ని పెంచుకోవాలి. ఎంత కష్టం! కానీ వినేశ్ దృఢంగా నిలబడింది. తనేమిటో నిరూపించుకుంది. కనుకనే ప్రస్తుత ఒలింపిక్ చాంపియన్, ఏకంగా మూడుసార్లు ప్రపంచ చాంపియన్ అయిన జపాన్ క్రీడాకారిణి సుసాకి యుయుపై 3-2 తేడాతో గెలిచి ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యాల్లో ముంచింది. బరిలో ఇంతవరకూ ఓటమే చవిచూడని నంబర్ వన్ యుయు నిజానికి ఈ పోరులో అందరి ఫేవరెట్. అటుపై ప్రతిభావంతులుగా పేరొందిన ఉక్రెయిన్, క్యూబా క్రీడా దిగ్గజాలను కూడా వినేశ్ సునాయాసంగా అధిగమించింది. బుధవారం అమెరికా క్రీడాకారిణి సారా హిల్డెర్‌బ్రాంట్‌తో తలపడబోతున్న తరుణంలో ఉండాల్సిన 50 కిలోల బరువు కంటే కేవలం వందగ్రాములు అధికంగా ఉందన్న కారణంతో వినేశ్‌ను అనర్హురాలిగా ప్రకటించటం దురదృష్టకరం. గతంలోనూ ఆమెకు బరిలో సమస్యలు తప్పలేదు. వరసగా 2016, 2020 ఒలింపిక్స్ పోటీల్లో బరి నుంచి నిష్క్రమించాల్సి వచ్చిన వినేశ్‌పై ఎవరికీ పెద్దగా అంచనాల్లేవు. అసలు 2016లో మోకాలి గాయం అయ్యాక ఇక ఆమె క్రీడలకు స్వస్తి చెప్పక తప్పదని అనుకున్నారు. దానికి తోడు నిరుడు గాయానికి శస్త్రచికిత్స చేయించుకోవాల్సి వచ్చింది. నిరసనోద్యమం సరేసరి. వీటన్నిటినీ అధిగమించి ఆమె మ్యాట్‌పైకొచ్చింది. అచిరకాలంలోనే అద్భుతంగా రాణించింది. మంగళవారం నాటి ఆటను చూసినవారంతా ఫైనల్లో ఆమె స్వర్ణం చేజిక్కించుకోవటం ఖాయమని అనుకుంటుండగా ఊహించని విపరిణామమిది. ఒలింపిక్స్ చరిత్రలో భారతీయ క్రీడాకారులకు ఎన్నడూ ఎదురు కాని అనుభవమిది. వినేశ్ అనర్హత వెనక కుట్ర కోణం ఉండొచ్చని, ఆమెను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన బృందం అలసత్వాన్ని ప్రదర్శించిందని సామాజిక మాధ్యమాల్లో ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కుట్రకోణం వెలికితీయాలంటూ లోక్‌సభలో విపక్షం వాకౌట్ కూడా చేసింది. అయితే మన ఒలింపిక్ అసోసియేషన్ ఆమె బరువు తగ్గడానికి ముందురోజు రాత్రంతా ఏమేం చేయాల్సి వచ్చిందో ఏకరువు పెడుతోంది. ఆ మాటెలావున్నా ఒలింపిక్స్‌లో అనుసరించే నిబంధనలు అత్యంత కఠినమైనవవి. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ నిబంధనల్లోని 11వ అధికరణ ప్రకారం నిర్దిష్టమైన బరువు దాటితే క్రీడాకారులను అనుమతించే ప్రసక్తే లేదంటున్నారు. మంగళవారం ఇటలీ క్రీడాకారిణి లియుజీకి కూడా ఇలాంటి చేదు అనుభవమే ఎదురైంది. ఈ నిబంధనలపై ఇప్పటికి రెండుసార్లు ఒలింపిక్స్ అనుభవం గల వినేశ్‌కు గానీ, నిరంతరం అదే పనిలో ఉండే మన బృందానికి గానీ అవగాహన లేకపోవటం ఆశ్చర్యకరమే. ఈ విషయంలో వినేశ్‌ను ఎవరైనా పక్క దోవ పట్టించి వుంటారా అనేది ఆమె చెబితే గానీ తెలిసే అవకాశం లేదు. ఆటపైనే సర్వశక్తులూ ఒడ్డాల్సిన క్రీడాకారులకు ఇతరేతర సమస్యలు ఎదురుకావటం విచారించదగ్గ విషయం. వినేశ్‌కు నిరుడు చేదు అనుభవాలు ఎదురుకాకపోతే కుట్ర ఆరోపణలు వచ్చి ఉండేవే కాదు. మొత్తానికి మన దేశానికి తలమానికమనదగ్గ క్రీడాకారులను ఎలా గౌరవించుకోవాలో, ఎంత అపురూపంగా చూసు కోవాలో తాజా ఉదంతం తెలియజెబుతోంది. దీన్నుంచి గుణపాఠం నేర్వగలిగితేనే అంతర్జాతీయ క్రీడా యవనికపై మనం తళుకులీనగలమని గ్రహించాలి. రాజకీయ సంకెళ్ల నుంచి క్రీడా వ్యవస్థలను విముక్తం చేయాలి.

# చదువే విద్యార్థుల రేపటి భవిష్యత్తుకు పెట్టుబడి

- -ప్రైవేటు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతాం
- -వలపర్ల మార్టూరు జిల్లా పరిషత్ పాఠశాలలో సైకిల్ పంపిణీ
- -విద్యార్థులకు సైకిళ్ళు అందజేసిన ఎమ్మెల్యే ఏలూరి



రాయల్ జర్నలిజం,మార్టూరు,ఆగస్టు 10 : ఉన్నత చదువులే విద్యార్థుల రేపటి భవిష్యత్తుకు పెట్టుబడి, విద్యుత్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం వలపర్ల జిల్లా పరిషత్ హై స్కూల్, మార్టూరు జిల్లా పరిషత్ హై స్కూల్ వంద మంది విద్యార్థులకు ఏకం యూఎస్ఏ, ఎఫర్ట్, పిజిఎన్ఎఫ్ సంస్థల ఆధ్వర్యంలో ఉచిత సైకిళ్లను ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జీవితంలో ఏదైనా సాధించాలంటే విద్య తోనే సాధ్యమన్నారు. చదువు విజ్ఞానాన్ని తెలివితేటలను పెంచుతుందన్నారు. చదువులకు పేదరికం అడ్డు కాదన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులకు తమ వంతు కర్తవ్యంగా మంచి సంకల్పంతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేలా దూర ప్రాంత విద్యార్థులకు సైకిల్ అందించేందుకు ముందుకు వచ్చిన ఆయా సంస్థల ప్రతినిధులందరికీ అభినందనలు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యానందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేలా కార్పొరేట్ విద్యను అందించేందుకు మంత్రి లోకేష్ ప్రత్యేక ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. ఏమి ఆశించకుండా నిస్వార్థ సేవ భావంతో పనిచేసిన ఆయా సంస్థల ప్రతినిధులను అభినందించారు. తన చిన్నతనంలో అనేకమంది విద్యార్థులు దూర ప్రాంతం వెళ్లేందుకు సైకిల్ కొనుగోలు చేసే ఆర్థిక పరిస్థితి లేక చదువులు మానేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తనకు తన తల్లిదండ్రులు ఎంతో కష్టపడి సెకండ్ హ్యాండ్ సైకిల్ కొని ఇచ్చారని తాను ఏడవ తరగతి కోనంకి నుంచి వలపర్ల హైస్కూల్ కు వచ్చి చదువుకున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని లక్ష్యం దిశగా అడుగులు వేయాలన్నారు. తొలుత ఎన్సిసి విద్యార్థులు ఎమ్మెల్యే ఏలూరికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఏకం యూఎస్ఏ ఆర్గనైజర్ శుద్ధ మాల అర్చనాకుమారి, ఎఫర్ట్ మోహన్ రావు, డాక్టర్ సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భలే పాయింట్ పట్టారు..! లోక్ సభలో జనసేన ఎంపీ బాలశౌరి అదరగొట్టారుగా..!



మచిలీపట్నం : ఆంధ్ర ప్రదేశ్ ఎంపీ వల్లభనేని బాలశౌరి కేంద్ర ప్రభుత్వ పథకంపై లోక్ సభలో ఆసక్తికరమైన ప్రశ్న సంధించారు. ఆయన ప్రశ్న సభలోని సభ్యులనే కాదు ప్రజలను కూడా ఆలోచింపజేసేలా వుంది. కేంద్ర ప్రభుత్వ పథకంపై ఇంత క్షుణ్ణంగా ఆలోచించి సమస్యను గుర్తించిన జనసేన ఎంపీ బాలశౌరిని సహచర ఎంపీలతో పాటు సభలోనివారు అభినందించారు.

**బాలశౌరి ప్రశ్నేంటి ?**

దేశంలోని ప్రతి ఇంటికి తాగునీరు అందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకాన్ని చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ పథకం కింద ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ఇవ్వాలన్నది కేంద్రం ఆలోచన. అయితే ఇలా చేయడంవల్ల క్షేత్రస్థాయిలో ఏర్పడే సమస్యను గుర్తించిన మచిలీపట్నం ఎంపీ ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. దేశవ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ 78 శాతం పూర్తయితే కృష్ణా జిల్లాలో మాత్రం కేవలం 59 శాతమే పూర్తయ్యిందని ఎంపీ బాలశౌరి తెలియజేశారు. అంటే ఇప్పటివరకు తన సొంత జిల్లాలోని మొత్తం 3 లక్షల 75 వేల ఇళ్లకు గాను 2.2 లక్షల ఇళ్లకు మాత్రమే మంచినీటి సౌకర్యం కల్పించారు. ఇంకా లక్షన్నరకు పైగా ఇళ్లకు మంచినీటి కుళాయి కనెక్షన్ ఇవ్వాల్సి ఉందని తెలిపారు. ఆ ఇళ్లకు కూడా జల్ జీవన్ మిషన్ కింద నల్లా కనెక్షన్లు ఇవ్వాలని జనసేన ఎంపీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇక జల్ జీవన్ మిషన్ పథకాన్ని 2024లో అంటే ఈ ఏడాదిలో పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది... కానీ ఈ లక్ష్యం ఎక్కడా నెరవేరలేదన్నారు. కాబట్టి మరిన్ని నిధులు సమకూర్చి కనీసం రాబోయే నాలుగైదేళ్లు కొనసాగించాలని సూచించారు. ఈ మిషన్ లక్ష్యాన్ని పూర్తిచేసి ప్రతి కుటుంబానికి ఒక కుళాయి ఏర్పాటు చేయాలని సూచించారు. తన సొంత జిల్లా ప్రజల దాహార్తి తీర్చేలా ఈ పథకాన్ని సమగ్రంగా అమలు చేయాలని జనసేన ఎంపీ బాలశౌరి లోక్ సభ వేదికగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇలా జల్ జీవన్ మిషన్ పథకంలో ఉన్న చిన్నచిన్న ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు ఎంపీ బాలశౌరి. ఆయన సూచనలపై కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది.

# 'డ్యాష్ క్యామ్'లకు డిమాండ్

అమరావతి : తేలికపాటి, భారీ వాహనాలకు డ్యాష్ బోర్డుల వద్ద కెమెరాల ఫిక్సింగ్ 2016 ఫిబ్రవరి 21.... కుషాయిగూడలోని పోలీసుస్టేషన్ ఎదురుగా ఉన్న రోడ్డు...ఏపీ 29 బీటీ 6615 లారీ వల్ల జరిగిన ప్రమాదంలో నల్లగొండ జిల్లా చీకటిమామిడికి చెందిన భూపతి మధుసూదనరావు చనిపోయారు. అది ప్రమాదంకాదంటూ లారీ డ్రైవర్ నెత్తి నోరు బాదుకున్నారు. ఘటనాస్థలికి సమీపంలో ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డు అయిన ఫీడ్‌ను అధ్యయనం చేసిన పోలీసులు..మధుసూదనరావు ఆత్మహత్య చేసుకున్నట్లు తేల్చారు. ఈ ఉదంతం చోటు చేసుకున్న చోట సీసీ కెమెరాలు లేకపోతే..! 'ఆనవాయితీ' ప్రకారం లారీ డ్రైవర్ కేసు విచారణను ఎదుర్కోవాల్సి వచ్చేది. ఇలాంటి వాటితో పాటు డ్రైవర్లకు ఎదురయ్యే ఎన్నో సమస్యలకు పరిష్కారంగా అందుబాటులోకి వచ్చినవే డ్యాష్ క్యామ్స్‌గా పిలిచే డ్యాష్ బోర్డు కెమెరాలు. నగరంలో వీటి వినియోగం ఇటీవల కాలంలో 30 శాతం పెరిగినట్లు కార్ డెకార్స్ వ్యాపారులు చెబుతున్నారు.

**ఉదంతాలతో పాటు మోసాలు ఎన్నో...**

కుషాయిగూడలో జరిగిన మధుసూదన్ రావు తరహా ఉదంతాలతో పాటు ప్రమాదాల పేరుతో కొందరు చేసే మోసాలు అనునిత్యం చోటు చేసుకుంటున్నాయి. తమ వారిని ఉద్దేశపూర్వకంగా వాహనాలకు ఎదురుగా, పక్కన నుంచి సమీపంలోకి పంపించే వాళ్లు ఉన్నారు. ఇలా వెళ్లిన వాళ్లను ఆ వాహనాలు తాకితే చాలు తక్షణం కింద పడిపోతారు. అక్కడే ఉండే వారి సంబంధీకులు యాక్సిడెంట్ అంటూ హడావుడి చేస్తారు. మరికొన్ని ముఠాలైతే నిర్మానుష్య, రద్దీ తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వాహనాలను ఆపుతున్నారు. ఫలానా చోట యాక్సిడెంట్ చేసి, పట్టించుకోకుండా వచ్చేస్తున్నావంటూ డ్రైవర్లను మోసం చేస్తున్నారు. ఈ రెండు తరహాలకు చెందిన వారి ప్రధాన ఉద్దేశం..బెదిరించి డబ్బు గుంజడమే.

**హైఎండ్ వాహనాలకు ఇన్‌బుల్ట్‌గా...**

కీలక సందర్భాల్లో వినియోగించడంతో పాటు ఇలాంటి వారికి చెక్ చెప్పడానికి ఉద్దేశించినవే డ్యాష్ క్యామ్‌లు. ఇటీవల అనేక హైఎండ్ వాహనాల్లో నలు వైపులా దృశ్యాలను రికార్డు చేయడానికి ఉద్దేశించిన కెమెరాలు ఇన్‌బుల్ట్‌గానే వస్తున్నాయి. కొన్నాళ్ల క్రితం ఖరీదు చేసిన వాటితో పాటు పాత మోడల్స్‌కు చెందిన, సాధారణ వాహనాలను మాత్రం కేవలం వెనుక వైపు మాత్రమే కెమెరా ఉంటోంది. కొన్నింటిలో అసలు కెమెరానే ఉండట్లేదు. దీనివల్ల జరుగుతున్న నష్టాన్ని పరిగణలోకి తీసుకున్న అనేక కంపెనీలు ఈ డ్యాష్ క్యామ్‌లు అందుబాటులోకి తీసుకువచ్చాయి. రోడ్డు



ప్రమాదాలు జరిగినప్పుడు... ఏది పెద్ద వాహనమైతే దాని చోదకుడిదే తప్పు అన్నట్లు నమోదు చేసే 'ఆనవాయితీ' ఏళ్లుగా కొనసాగుతోంది. దీనికి ఈ డ్యాష్ క్యామ్స్ చెక్ చెబుతున్నాయి.

**డ్యాష్ క్యామ్స్ వల్ల ఉపయోగాలు ఎన్నో...**

ఇటీవల కాలంలో వాహన చోదకులు వినియోగిస్తున్న డ్యాష్ క్యామ్స్ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. ఏదైనా ఉదంతం జరిగినప్పుడు ఆద్యంతం ఏమి జరిగిందో ఈ వీడియో రుజువులను అందిస్తుంది. తప్పు ఎవరిది అనేది నిర్ధారించడంలో, బీమా క్లెయిమ్‌లను పొందడానికి ఉపయోగపడుతుంది. వాహనాలను యజమానులకు అప్పగించినప్పుడు వారి ప్రవర్తన తదితరాలను ఎప్పటికప్పుడు యజమానికి తెలిసేలా చేస్తుంది. పార్కింగ్ మోడ్‌లోనూ పనిచేసే కెమెరాల వల్ల హిట్-అండ్-రన్ కేసుల్లో కీలక సాక్ష్యాలు లభిస్తాయి. కొత్త డ్రైవర్లు వారి నైపుణ్యాలను మెరుగుపరచడంలోనూ వీటిలో నమోదైన ఫీడ్ కీలకపాత్ర పోషిస్తుంది. కొన్ని బీమా కంపెనీలు డాష్ క్యామ్‌లు ఉన్న వాహనాలకు ప్రీమియంల్లో డిస్కౌంట్లు ఆఫర్ చేస్తున్నాయి.

**పార్కింగ్ మోడ్‌లో పని చేసేవీ వాడాలి**

ఈ డ్యాష్ క్యామ్ వాహనం డ్యాష్ బోర్డ్ లేదా విండ్‌ షీల్డ్ పైన, రియర్ వ్యూ మిర్రర్ పక్కన/కింద ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. వీటిలో ప్రధానంగా రెండు రకాలు ఉన్నట్లు కోఠికి చెందిన కార్ డెకార్స్ నిపుణులు సయ్యద్ ముస్తాఖ్ చెప్తున్నారు. కొన్ని కేవలం ఇంజన్ ఆన్‌లో ఉన్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. వీటి వల్ల వాహనం పార్క్ చేసి ఉన్నప్పుడు చోటు చేసుకునే ఉదంతాల్లో ఉపయోగం ఉండదు. ఈ నేపథ్యంలోనే బ్యాటరీ ఆధారంగా వాహనం పార్కింగ్ చేసి ఉన్నప్పుడూ పని చేసేవి బిగించుకోవాలని సూచిస్తున్నారు. నిర్ణీత స్టోరేజ్ కెపాసిటీ, మంచి క్వాలిటీ ఉన్న వీడియోను అందించే వాటికే మొగ్గు చూపాలని స్పష్టం చేస్తున్నారు.

# రాయచోటిలో పిచ్చికుక్కల స్వైర విహారం



(రాయల్ జర్నలిజం) రాయచోటి ఆగస్టు 10: అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో పిచ్చికుక్కల స్వైర విహారం చేశాయి. పట్టణ వీధుల్లో శనివారం ఉదయమే దాదాపుగా 20 మందికి పైగా కుక్కకాటు గురయ్యారు భాధితులు. పట్టణంలోని రవి హాల్, కొత్తపల్లి, కొత్తపేట, కు చేందిన వారు కుక్కకాటు గురైన బాధితులు చికిత్స కోసం ప్రభుత్వం ఆసుపత్రికి తరలివచ్చారు. ప్రస్తుతం భాధితులు రాయచోటి లోని ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. రాయచోటి పట్టణ ప్రజలు కుక్కల తో బేంబేలేత్తుతున్నారు. ఒకే రోజు కుక్కలు పట్టణ ప్రజలపై విరుచుకుపడ్డాయి. అధికంగా జనాలను ఆసుపత్రి పాలు చేసిన పిచ్చి కుక్కను మాసాపేట లో స్థానికులు కోట్టి చంపారు. దింతో స్థానికులు ఉపిరిపిల్చుకోన్నారు.

# పేకాట స్థావరం పై పోలీసుల దాడి



రాయల్ జర్నలిజం ( సంతమాగులూరు) ఆగస్టు 10 : ఏల్చూరు గ్రామంలో శనివారం పేకాట ఆడుతున్నారని సమాచారంతో సంతమాగులూరు పోలీసులు పేకాట శిబిరం పై దాడి చేశారు. పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 23, 200 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సదరు ఎనిమిది మంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు పోలీసులు తెలియజేశారు.

# మంచి నడవడికతో ఉన్నత శిఖరాలు చేరవచ్చు



రాయల్ జర్నలిజం ( చీమకుర్తి ) ఆగస్టు 10 : విద్యార్థులు మంచి నడవడికతో బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సీఐ ఎం. సుబ్బారావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వివిధపాఠశాలలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవభావం కలిగి ఉండాలన్నారు. విద్యార్థులతో సీఐ మాట్లాడుతూ బాలికలు కొత్త వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. మంచి చెడుల విష యంలో అవగాహన కలిగి ఉండాలన్నారు.

# లాడ్జిలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 10 : లాడ్జి/హొటల్లలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చోటు చేసుకుంటే వాటి యజమానులపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి జిల్లా పరిధిలోని హొటల్ లు, లాడ్జ్ లు, రిసార్ట్స్ లను పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి వాటిలో విధులు నిర్వహించే సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరాలను నియంత్రించడానికి, అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడానికి, జిల్లాలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా పరిధిలోని హొటల్ లు, లాడ్జ్ లు, రిసార్ట్స్ లను పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చెయ్యడం జరిగిందన్నారు. పాత నేరస్తులు, నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తుల గురించి తనిఖీ చేయడం జరిగిందన్నారు. హొటళ్ళు, లాడ్జీలు, రిసార్ట్స్ లలో వుండడానికి వచ్చే వారి గుర్తింపు కార్డులను తనిఖీ చేసి, వివరాలు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు, యజమానులకు సూచించడం జరిగిందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడానికి అవకాశం ఉన్నవారికి ఆశ్రయం కల్పించరాదని హెచ్చరించారు. లాడ్జి/హొటల్లలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చోటు చేసుకుంటే వాటి యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు. పాత నేరస్తులు, అవాంఛనీయ ఘటనలకు పాల్పడే అవకాశం వున్న వారు, అనుమానితులు ఉంటే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని, (లేదా) డయల్ 100, 112 లకు కాల్ చేసి సమాచారం అందజేయాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

# రామసముద్రంలో భారీ వర్షం....

## కుంటని తలపించిన సబ్ స్టేషన్.....



రామసముద్రం.ఆగస్టు 10 రాయల్ జర్నలిజం: మండలం శనివారం1:2 గంటల మధ్య ఉరుములు మెరుపులు భారీ వర్షం కురిసింది.చెరువు, కుంటల కు వర్షపు నీరు చేరాయి.రైతులు పండించిన టమోటా, కోసు, కొత్తిమీరి పంటలకు తీవ్రనష్టం.రైతులు పండించిన పంటలు పరిస్థితి సోమవారం అధికారులు పరిశీలించాల్సి ఉంది.మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లోకి అడుగు మోపాలంటే బురద నీరు తొక్కాల్సినని పరిస్థితి ఏర్పడింది.శనివారం వేకువజామున కురిసిన వర్షానికి సబ్ స్టేషన్ లో వర్షపు నీరు నిలిచిపోయి కుంటను తలపిస్తోంది. దీంతో విద్యుత్ సిబ్బదితో పాటు రైతులు కూడా వర్షపు నీటిలో వెళ్లాల్సి వచ్చింది. ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్పందించి సబ్ స్టేషన్ లో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అలాగే పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డి పల్లె గ్రామంలో కొండామర్రి శివశంకర్ రెడ్డి ఇంటి ప్రహరీ గోడ వర్షానికి కూలింది. రైతుకు ఒకలక్ష రూపాయలు నష్టం అయ్యిందన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

# చీమకుర్తిలో రక్షణ లేని రవాణా



రాయల్ జర్నలిజం ( చీమకుర్తి ) ఆగస్టు 10 : మర్రిచెట్లపాలెం నుంచి బూద వాడకు రాళ్లను తరలిస్తున్న తీరిది. ముడిరాయిని నిర్దేశిత పరిమాణంలో కోశాక మిగిలిన వ్యర్థాలను కంకర, ఇతర రూపాల్లో వినియో గించేందుకు సంబంధిత యూనిట్లకు తరలిస్తుంటారు. ఇంతవరకు బాగానే ఉన్నా, రవాణాలో కనీస జాగ్రత్తలు పాటించక పోవడంతో వెనుకగా వచ్చే వాహనదారులు ఎక్కడ అవి జారి పడ తాయోనని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించాలని సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా శ్రీరామ కోటి జప యజ్ఞం...

## స్వామి వారిని దర్శించుకున్న భక్తులు



(రామసముద్రం) ఆగస్ట్ 10 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల కేంద్రంలో బలిజ వీధి, కర్నాల వీధి లో వెలసి ఉన్న శ్రీరాముని ఆలయంలో శ్రావణమాసం మొదటి శనివారం కావడంతో స్థానికుల సహకారంతో శ్రీరామ కోటి జప యజ్ఞాన్ని తలపెట్టారు. ఉదయం సీతారాముల వారికి అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించి కలిసస్థాపన చేసి రామకోటిని ప్రారంభించారు. శ్రీరామ జపాన్ని జపిస్తూ 24 గంటలు ఈ యాగం కొనసాగుతుందని తెలిపారు. ఆలయం వద్ద గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో బలిజవేది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ డిమాండ్



రాయల్ జర్నలిజం (రాయచోటి) ఆగస్టు 10 : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో 2002 డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ ద్వారా బోగస్ సంస్థల నకిలీ ధృవపత్రలతోను, అలాగే స్వయంగా అచ్చు వేయించుకొన్న బోగస్ సర్టిఫికేట్లుతో కాంట్రాక్టు మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లు (మేల్) ఉద్యోగులను పొంది రెగ్యులర్ కూడా చేయించుకున్న వారిని రాష్ట్ర సాధారణ పరిపాలన (విజిలెన్స్,ఎన్ఫోర్స్మెంట్) శాఖ సమర్పించిన అఫిషియల్ రిపోర్ట్ మేరకు హెల్త్ అసిస్టెంట్ల బోగస్ సర్టిఫికేట్లు ఏరివేయాలని ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి పత్రిక విలేఖరులతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ 2002 ఆగస్టు 11 వ తేదీన పారా మెడికల్ ఉద్యోగుల నియామకం కోసం వ్రాత పరీక్ష నిర్వహించిందని ఆయన తెలిపారు.నేటికీ 22 సంవత్సరల కాలం గడిచిపోయినా బోగస్ సర్టిఫికేట్లు ఏరివేయలేక పోవడం ప్రభుత్వాలకు అవమానకరమైన విషయంగా మిగిలిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని విధాలా అర్హులైన కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్లును ప్రక్కన పెట్టి,అనర్హులైన బోగస్ సర్టిఫికేట్లు వాళ్ళను రెగ్యులర్ చేయడం చట్టప్రకారం శిక్షార్హమైన నేరమని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ శిక్షణ సంస్థలైన ప్రభుత్వ వైద్య కళాశాలయందు శానిటరీ ఇన్స్పెక్టర్ ట్రైనింగ్ కోర్సును, ప్రాంతీయ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ ట్రైనింగ్ సెంటర్ నందు మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మెల్)ట్రైనింగ్ కోర్సు నందు శిక్షణ పొందిన కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్లును జీవో ఆర్టీ నెంబర్ 273 ప్రకారం, సుప్రీం కోర్టు తీర్పు మేరకు కూడా రెగ్యులర్ చేయకపోవడం దారుణమైన విషయంగా పరిగణించాలని ఆయన వివరించారు. జీవో యంయస్ నెంబర్ 273 సబార్డినేట్ సర్వీసెస్ రూల్స్ ప్రకారం ప్రస్తుతం అమలు ఉన్న ఇంటర్మీడియట్ విద్యా అర్హతతో ,రాష్ట్ర ప్రభుత్వం చేత నిర్మితమైన బోర్డు ఆప్ ఎక్సామినర్స్ ద్వారా శిక్షణ పరీక్షలు నిర్వహించబడి పాసైన వారికి తప్పనిసరిగా రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నేడు 10 వ తరగతి గవర్నమెంట్ స్కూల్ లోనైనా, ప్రైవేటు స్కూల్ లో నైనా పరీక్షలు నిర్వహించేది కేవలం బోర్డు ఆప్ సెకండ్రి ఏడుకేషన్, అలాగే ఇంటర్మీడియట్ పరీక్షలు కూడా బోర్డు ఆప్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వారు పరీక్షలు నిర్వహిస్తారు. ప్రభుత్వ నుంచి ఎటువంటి అనుమతులు లేని, ప్రభుత్వం అజమాయిషీలో పరీక్షలు నిర్వహించని సంస్థలు బోగస్ కాక మరే మౌతాయని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే శిక్షణ సంస్థల ఏర్పాటు చేసి, కోర్సు ప్రవేశం కోరకు కూడా ఇంటర్మీడియట్ అర్హతతో, మార్కు మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, లోకల్, నాన్-లోకల్, నిర్దిష్టమైన విద్యా సంవత్సరంలో, నిర్దిష్టమైన సిలబస్ తో, క్షేత్రం స్థాయిలో శిక్షణ పొందిన, ప్రభుత్వం చేత నిర్మించబడిన పరీక్షలు పాసైన వారు ఉన్నారని ఆయన తెలిపారు.ఇప్పటికి 40 సంవత్సరాల కాలం గడిచినప్పటికి రెగ్యులర్ కాకుండా ఉండడానికి కారణం కేవలం బోగస్ సంస్థలు, తాము స్వయంగా అచ్చు వేయించుకొన్న బోగస్ సర్టిఫికేట్లుదారులే ముమ్మాటికీ కారణమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో పెద్ద పెద్ద అవినీతి అక్రమాలను కూడా వెలుగులోనికి తెచ్చె మీడియా, వాటిని ఎప్పటికప్పుడు అణిచివేచే ప్రభుత్వ యంత్రాంగం విఫలం చేందడం చాలా చాలా బాధాకరమైన అనుభవమని విషాదం వ్యక్తం చేశారు.

# వైభవంగా శ్రావణమాసం మొదటి శనివారం



(రామసముద్రం)ఆగస్ట్ 10 రాయల్ జర్నలిజం.మండలంలోని దిన్నిపల్లె గ్రామ సమీపంలోని మోరు కొండ లో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన గెవితిమ్మరాయస్వామి ఆలయంలో మొదటి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బటర్ వారి ఆధ్వర్యంలో అనిల్ స్వామి ఉదయమే స్వామి వారికి వేదమత్రాలతో ఆలయ శుద్ధి స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరణ చేసి భక్తుల దర్శనార్థం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ప్రత్యేక దర్శనం,సహజదర్శనం, క్యూ పద్ధతిని ఆలయ చైర్మన్ రఘుపతి మరియు గ్రామ పెద్దలు ప్రజలు సహకారంతో ఆలయం ముందు జెసిబి తో రోడ్లు విస్తరణచేసి,ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. స్వామిని దర్శించుకున్న భక్తులకు అన్న దానం నిర్వహించారు.

# రామసముద్రం సబ్ ఇన్స్పెక్టర్‌గా జి రవికుమార్



(రామసముద్రం)ఆగస్ట్ 10 రాయల్ జర్నలిజం : మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా జి. రవికుమార్ ను నియమిస్తూ కర్నూల్ రేంజ్ డి ఐ జి డాక్టర్ కోయ ప్రవీణ్ కుమార్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం పనిచేస్తున్నా ఎస్ఐచంద్రశేఖర్ ను కర్నూల్ వి ఆర్ కు బదిలీ చేశారు. ఎస్ ఐ గా రవికుమార్ చౌడేపల్లె, రామసముద్రం, మదనపల్లిలో విధులు నిర్వహించారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి కావిళ్ల మోసిన భక్తులు



(రామసముద్రం) ఆగస్ట్ 10 రాయల్ జర్నలిజం: మండల కేంద్రం,పెద్దకురపల్లి పంచాయతీలో ని తిరుమల రెడ్డివారిపల్లి గ్రామవాసులు శనివారం భక్తిశ్రద్ధలతో కావిళ్ల పండగను రామసముద్రం లో ఘనంగా నిర్వహించారు.రామ సముద్రం, తిరుమల రెడ్డివారిపల్లి గ్రామస్తులు ఉపవాస దీక్షతో శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు వస్త్రాలు ధరించి కావిల్లును పూజించి కేరళ వాయిద్యాలనడుమ హరో%శీ%హర హరో%శీ%హర అంటూ స్వామి వారిని దీక్షించి రామసముద్రం తిరుమల రెడ్డివారిపల్లి గ్రామ భక్తులు గ్రామం నుంచి తమిళనాడులోని తిరుత్తని కి బయలుదేరి వెళ్లి అక్కడ ముడుపులు చెల్లిస్తారు.ఈ వేడుకను చూసేందుకు బంధుమిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మీ నేస్తం ఆధ్వర్యంలో రక్తదానం



రాయల్ జర్నలిజం (రాయచోటి) ఆగస్టు 10 : రాయచోటి పట్టణం లో యశోద హాస్పిటల్ ప్రసన్నకుమారి 22 సం గర్భాని స్త్రీ హాస్పిటల్ చేరారు అకస్మాత్తుగా రక్తం అవసరమని డాక్టర్లు సూచించడంతో వెంటనే రాయచోటి మీ నేస్తం సేవా సంస్థ వ్యవస్థాపకుడు భూపతి యాదవ్ ను ఆమె బంధువులు సంప్రదించడంతో వెంటనే పలేని శ్రీనువాసూలు ను పిలిపించి A+ రక్తం అందజేశారు దీంతో ఆమెకు ప్రాణాపాయం తప్పినట్లు వ్యవస్థాపకుడు భూపతి యాదవ్ తెలిపారు తాము రక్తం అవసరమైన వారికి అన్నివేళలా ముందుండి తమ సంస్థ ద్వారా వీలైనంతవరకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు రక్తదానం ప్రాణదానం తో సమానం అని యువకులు రక్తదానం చేయడం వల్ల ఇతరులకు ప్రాణదానం చేసినట్లు అవుతుందని ఈ విషయం గమనించి యువకులు రక్తదానం చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో దీపా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది నవిత,రివి నాయక్, చంద్రహాస్ లు పాల్గొన్నారు

# గేయ రచయిత శంకరంబాడి సుందరాచారి జయంతి




రాయల్ జర్నలిజం, (వాల్మీకిపురం), ఆగస్టు 10: మా తెలుగు తల్లికి మల్లెపూదండ గేయ రచయిత శంకరంబాడి సుందరాచారి జయంతిని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభు చరణ్ మాట్లాడుతూ 1914 ఆగస్టు 10 న తిరుపతిలో ఆయన జన్మించారని, హైస్కూల్ వరకు తిరుపతిలోనే చదువుకున్నారని, మదనపల్లిలోని బీ టి కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యారున్నారు. పలు శతకాలు, నాటకాలు, బుర్రకథలు వ్రాసారున్నారు. శంకరంబాడి రచించిన మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతం 1975లో జరిగిన తొలి తెలుగు ప్రపంచ మహాసభలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర గీతంగా గుర్తించిందన్నారు. శంకరంబాడిని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రసన్న కవి అని గౌరవించిందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కల్పన, వైస్ ప్రిన్సిపల్ రామలక్ష్మమ్మ, ఉపాధ్యాయులు ధనలక్ష్మమ్మ, ఫర్హత్ కౌసర్, జ్యోతి, సత్యమ్మ, శైలజ, గౌతమి, రేఖ,బేబి ప్రసన్న, సరస్వతి, వినయ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి రోజా సంచలన నిర్ణయం!

(మొదటి పేజీ తరువాయి)

పైన ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా చర్చ జరుగుతుంది. రోజా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి తమిళ స్టార్ హీరో విజయ్ పార్టీ తరఫున పోటీ చేస్తారని ప్రస్తుతం వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఎక్కువగా తమిళనాడులోనే తిరుగుతున్న రోజా తమిళ రాజకీయాలలోకి ఎంట్రీ ఇస్తారని, ఏపీ రాజకీయాల నుంచి వైదొలుగుతారని ఆసక్తికర చర్చ జరుగుతుంది.రోజా సొంత నియోజకవర్గమైన నగరిలోనూ సొంత పార్టీలో ఆమెకు శత్రువులు ఉండడంతో వైసీపీలో ఇమడలేకపోతున్నట్టుగా కూడా టాక్ వినిపిస్తుంది. ఓ పక్క వైసిపి అధికారంలో లేకపోవడం, మరోవైపు సొంత పార్టీ నేతలతో ఉన్న సమస్యలు, వైసీపీకి గుడ్ బై చెప్పి వేరే పార్టీలోకి వెళదామన్నా ఏపీలోని ఇతర పార్టీలలోకి వెళ్లలేని పరిస్థితి వెరసి రోజా రాజకీయాలలో ఎలాంటి అడుగు వేయాలో అర్థంకాక తమిళనాడు రాజకీయాలపై ఫోకస్ చేస్తున్నారని ప్రచారం సాగుతుంది.అయితే గత కొద్ది రోజులుగా రోజా పొలిటికల్ కెరీర్ పైన పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నా దీనిపైన ఇప్పటివరకు రోజా స్పందించలేదు. ఇది నిజమా.. అబద్ధమా.. తన రాజకీయ భవితవ్యం ఏంటి అన్న విషయం పైన రోజా ఇప్పటివరకు మాట్లాడలేదు. దీంతో కూడా ఆమె రాజకీయంగా సంచలన నిర్ణయం తీసుకుంటారన్న అనుమానం బలపడుతుంది.అయితే రోజా పార్టీ మారుతున్నట్టు పెద్ద ఎత్తున ప్రచారం అవుతున్న వార్తల పైన ఆమె వేగంగా స్పందిస్తే బాగుంటుందని నెటిజెన్లు అభిప్రాయపడుతున్నారు. మరి ఏపీ రాజకీయాలకు నిజంగానే రోజా గుడ్ బై చెబుతారా? రోజా రాజకీయాల విషయంలో సంచలన నిర్ణయం తీసుకున్నారా? అన్నదానికి రోజానే సమాధానం చెప్పాలి.

# విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికలో కొత్త ట్విస్ట్ - గెలుపు ఖాయమా..!!

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువగా ఉండటంతో...తాము గెలుస్తామని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఇదే సమయంలో కూటమి నేతలు చంద్రబాబుతో సమావేశమయ్యారు. పార్టీల బలాబలాల పైన చంద్రబాబు ఆరా తీసారు. రూరల్ పరిధిలోని ఓటర్ల పైన మరింత సమాచారం కోరారు. వైసీపీ ఇప్పటికే క్యాంపు ఏర్పాటు చేసిన అంశం పైన చర్చ జరిగింది. దీంతో, పోటీ..అభ్యర్థి అంశం పైన చంద్రబాబు నిర్ణయం పెండింగ్ లో పెట్టారు.

**బొత్సా సమావేశం:** ఇటు పార్టీ నేతలతోవైసీపీ అభ్యర్ది బొత్సా సమావేశం అయ్యారు.12వ తేదీన నామినేషన్ వేస్తానని చెప్పారు. ఈ క్రమంలో అందరి సహకారం కావాలని కోరుతున్నానన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కార్పొరేటర్లతో సమావేశం అయ్యామని, కూటమి ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసిన వైసీపీదే విజయమని కన్నబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. తమకు సంఖ్యా బలం ఉన్నా పోటీకి రావడం వెనుక ఉన్న అంతర్యాం అర్థం కావడం లేదన్నారు. ఎవ్వరు ఎవరి కోసం గేట్లు తెరిచారో 2019 ఎన్నికల్లో చుసామని వ్యాఖ్యానించారు.

**వైసీపీ ధీమా :** ఎవ్వరు ఎన్ని కుట్రలు చేసిన వైసీపీకి విజయం ఖాయమన్నారు. బొత్స సత్యనారాయణ స్థానికేతరుడు అంటే మరి ఇక్కడ గెలిచిన సీఎం రమేష్ ఎక్కడి వారని కురసాల కన్నబాబు ప్రశ్నించారు. అటు జగన్ ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. 2014లో వైసీపీ నుంచి గెలిచి.. టీడీపీలోకి వెళ్లిన 23 మంది ఎమ్మెల్యేలకు రూ. 20 కోట్ల చొప్పున ఇస్తామని నమ్మించి.. కేవలం అడ్వాన్సు ఇచ్చి వదిలేశారని చెప్పారు. ఇప్పుడు కూడా విశాఖ జిల్లా స్థానిక ప్రజాప్రతినిధులకు అడ్వాన్సులతోనే సరిపుచ్చుతారని హెచ్చరించారు. దీంతో, ఇప్పుడు విశాఖ ఎమ్మెల్సీ ఎన్నిక పైన రాజకీయంగా ఉత్కంఠ పెరుగుతోంది.

# 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి



(రామసముద్రం)ఆగస్టు 10 రాయల్ జర్నలిజం : రామసముద్రం మండలం బిజెపి పార్టీ మండల స్థాయి కార్యవర్గం సమావేశం నిర్వహించారు.ఆ సమావేశంలో వాళ్ళ మాట్లాడుతూ రాబోయే 78 వ స్వాతంత్ర దినోత్సవం కోసం ప్రతి ఇంటి మీద జాతీయ జెండా " హర్ ఘర్ తిరంగా అభియాన్". లో ప్రతి ఇంటి మీద జాతీయ జెండా కట్టాలని,స్వాతంత్ర సమరయోధులకు పుష్పంజలి గటించాలని,బైక్ ర్యాలీ నిర్వహించాలని తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు . మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా రామసముద్రం ఎగువ హరిజనవాడ కృష్ణప్ప ను నియమిస్తూ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బి. నరసింహులు నిర్ణయం చేశారు. ఇందులో మండల అధ్యక్షులు ఇంజం ఆనంద్ కుమార్ నాయుడు,జిల్లా ఉపాధ్యక్షులు బీజేపీ కృష్ణమూర్తి, మండల జనరల్ సెక్రటరీ శేఖర్, యువమోర్చ సుబ్రహ్మణ్యం నాయుడు, వెంకటేష్, శివారెడ్డి, మంజునాథ్, ఎమ్మార్పీఎస్ గంగాధర్, కొండప్ప,గంగాధర్, కిసాన్ మోర్చా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత నామినేటెడ్ పదవుల జాబితా సిద్ధం – లిస్టులో..!

హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ నేతలకు పదవుల పందేరానికి రంగం సిద్దమైంది. రెండో విడత నామినేటెడ్ పదవుల జాబితా ఖరారు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ విదేశీ పర్యటన నుంచి వచ్చిన తరువాత ఈ జాబితాను అధికారికంగా ప్రకటించనున్నారు. ఇప్పటికే పార్టీ నాయకత్వం నామినేటెడ్ పదవుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అదే సమయంలో టీపీసీసీకి కొత్త సారధితో పాటుగా మంత్రివర్గ విస్తరణ పైన పార్టీ నాయకత్వం తుది నిర్ణయం తీసుకోనుంది.

**పదువుల పంపకాలు** : తెలంగాణ కాంగ్రెస్ లో మరోసారి పదవులు భర్తీకి చర్యలు మొదలయ్యాయి. మొదటి విడతలో 37 పోస్టులు భర్తీ అయ్యాయి. ఇక రెండో విడత కార్పొరేషన్ పదవుల పంపకానికి రంగం సిద్ధమైంది. ఈసారి కీలకమైన కార్పొరేషన్ పదవుల భర్తీతో పాటు.. ప్రభుత్వం కొత్తగా రైతు, విద్య కమిషన్లు ఏర్పాటు చేయనుంది. వాటితో పాటు బిసీ కమీషన్ భర్తీ ఏర్పాటు దిశగా తుది కసరత్తు జరుగుతోంది. పదవుల కోసం చివరి నిమిషంలో నేతలు లాబీయింగ్ ముమ్మరం చేసారు. తొలి విడతలో మహిళా, ఫైనాన్స్ కమిషన్‌లకు చైర్మన్లను, మెంబర్లను కూడా వేసింది.

**సీనియర్లకు ప్రాధాన్యత** : రెండో విడత నామినేటెడ్ పదవుల్లో భాగంగా మొదటి విడతలో చోటు దక్కని సామాజిక వర్గాలకు, నేతలకు ఈసారి బెర్త్ పక్కా అనే టాక్ పార్టీలో బలంగా వినిపిస్తుంది. ఈసారి చాలా కీలకమైన కార్పొరేషన్ పదవులు భర్తీ కానున్నాయి. ఆర్టీసీ కార్పొరేషన్, సివిల్ సప్లై కార్పొరేషన్, మూసీ కార్పొరేషన్, హెచ్ఎండిఏ, రెడ్కో, మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, హాకా, రైతు కమిషన్, విద్యా కమిషన్, స్టేట్ కౌన్సిల్ చైర్మన్, యాదవ, కూర్మ కార్పొరేషన్, చేనేత కార్పొరేషన్ పదవులు భర్తీ కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొందరి పేర్లు ఫైనల్ అయినట్లు సమాచారం.

**జాబితా సిద్ధం:** రైతు కమిషన్ చైర్మన్ గా సీనియర్ నేత కోదండరెడ్డి, విద్య కమిషన్ చైర్మన్ గా రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి పేర్లు ఆమోదించినట్లు పార్టీ నేతల సమాచారం. ఈ రెండు కమిషన్‌లలో చెరో నలుగురు చొప్పున 8 మందిని మెంబర్లుగా నియమించనున్నారు. ప్రస్తుత బీసీ కమిషన్ కాల పరిమితి ముగియనుంది. కొత్త కమిషన్ ఛైర్మన్ గా నిరంజన్ పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. అదే విధంగా రాష్ట్ర హెచ్ఆర్సీ, సమాచార హక్కు చట్టం సభ్యులను నియమించాల్సి ఉంది. దీంతో, వచ్చే వారం రెండో విడత నామినేటెడ్ పదవుల భర్తీ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

# హైదరాబాద్‌కు వెల్లువెత్తుతున్న పెట్టుబడులు..తరలి రానున్న ప్రముఖ ఆరోగ్య సంస్థ కంపెనీ



హైదరాబాద్ : ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జొయిటిస్ కంపెనీ హైదరాబాద్?లో తమ కెపాబులిటీ సెంటర్ ను విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ నుంచి ఈ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. హైదరాబాద్‌లోని జొయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్? బాబుతో పాటు అధికారుల బృందంతో కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్‌లో తమ జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించే నిర్ణయాన్ని స్వాగతించారు. తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని అన్నారు. హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్ గా తీర్చిదిద్దాలనే తమ ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు. వందలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలో జోయిటిస్ రంగ ప్రవేశం హైదరాబాద్ కు మరింత గుర్తింపు తెస్తుందన్నారు. ఇండియాలో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందని జోయిటిస్ కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ అన్నారు. తమ కంపెనీ విస్తరణ జంతు ఆరోగ్యానికి సంబంధించి సరి కొత్త సాంకేతిక ఆవిష్కరణలకు ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి ప్రతిభా వనరులను సద్వినియోగం చేసుకుంటామని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ అన్నారు. ప్రపంచంతో పోటీ పడే సేవలందించటంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటామన్నారు. జొయిటిస్ కంపెనీ విస్తరణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వనరులు, తమ ప్రభుత్వ విధానాలపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబించిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్?బాబు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో కొత్త ఉద్యోగాలతో పాటు జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్లో కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. జొయిటిస్ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, నిరోధించే మార్గాలు, చికిత్స సంబంధిత అంశాలపై పని చేస్తోంది. జంతు సంరక్షణలో భాగంగా పశు వైద్యులు, పెంపుడు జంతువుల యజమానులు, రైతులకు అండగా నిలుస్తోంది. ఔషధాలతో పాటు వ్యాక్సిన్‌లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోంది.

# సోమవారం వరకు టైమ్ ఇస్తున్నా: జేసీ అల్టిమేటం



అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంలో చెలరేగిన ఇసుక వివాదం చిలికి చిలికి గాలీవానగా మారుతున్నట్టే కనిపిస్తోంది. రాష్ట్రంలో ఇష్టారాజ్యంగా ఇసుకను దోపిడీ చేస్తోన్నారంటూ తెలుగుదేశం పార్టీ నాయకులపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమౌతోన్న విషయం తెలిసిందే. ట్రాక్టర్లు, లారీల డ్రైవర్లు, యజమానుల నుంచి కమీషన్లను దండుకుంటోన్నారంటూ ఆరోపణలు రోజురోజుకూ వెల్లువెత్తుతోన్నాయి. ఉచిత ఇసుక పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారంటూ జనం మండిపడుతున్నారు. ఈ పరిణామాల మధ్య తెలుగుదేశం పార్టీకే చెందిన సీనియర్ నాయకుడు, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తెరమీదికి వచ్చారు. ఓ వీడియోను విడుదల చేశారు. ఇసుక విషయంలో జరుగుతున్న పరిణామాల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో తాను ఒప్పుకోనేది లేదని తేల్చి చెప్పారు. తన దగ్గర లిస్ట్ అంతా ఉందని, ఇందులో 40 పేర్లు ఉన్నాయని, సోమవారం వరకు దాన్ని పంపించమంటే పంపిస్తానని అన్నారు. ఎన్నికల్లో పని చేసినందుకు తమకు రేషన్ స్టోర్లు, సారాయి దుకాణాలను ఇస్తే చాలని అనుకుంటున్నారా? అని కొందరు చెబుతున్నారని, ఇది అభ్యంతరకరమని జేసీ ప్రభాకర్ రెడ్డి అన్నారు. అలాంటి వాళ్లకు నది మొత్తం ఇచ్చేయాలా? అంటూ ప్రశ్నించారు. ఇసుకను ఇష్టానుసారంగా తరలిస్తోన్నారని, అలాంటి వాళ్ల టిప్పర్లు, ట్రాక్టర్లు పట్టుకుని పోతే సంవత్సరం పాటు అవి బయటికి రావని జేసీ ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. ఇసుకను తరలించడానికి టిప్పర్లు, ట్రాక్టర్లను అద్దెకు ఇవ్వొద్దని, ఇస్తే నష్టపోతారని వాటి యజమానులకు సూచించారాయన. ఇసుక విషయంలో మాత్రం తాను ఎలాంటి జోక్యం చేసుకోలేనని జేసీ ప్రభాకర్ రెడ్డి తేల్చి చెప్పారు. తన అనుచరులు, తనకోసం ప్రాణాలను ఇచ్చిన వాళ్లయినా సరే ఈ విషయంలో మాత్రం తనను వదిలేయాలని దండం పెట్టి విజ్ఞప్తి చేశారు. అలాగని తాను వాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోనని, ఏదో ఒక రకంగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.

# పాత మద్యం బ్రాండ్లు, ధరల పై ఏపీ ప్రభుత్వం తాజా నిర్ణయం..!



అమరావతి : ఏపీలో పాత మద్యం బ్రాండ్లు అందుబాటులోకి రానున్నాయి. కొత్త ఎక్సైజ్ పాలసీ పైన కసరత్తు జరుగుతోంది. ఇకపై కొత్త ఎక్సైజ్ విధానంలో ప్రయివేటు వ్యక్తులకు ఆక్షన్ ద్వారా మద్యం దుకాణాలను కేటాయించనున్నారు. మద్యం దుకాణాల సంఖ్యకూడా పెరిగే అవకాశముంది. ధరలను తగ్గించేలా ప్రయత్నిస్తున్నామని ప్రభుత్వంలోని ముఖ్యులు చెబుతున్నారు. గతంలో ఉన్న బ్రాండ్లను ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న బ్రాండ్లను విక్రయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.

**కొత్త పాలసీ :** ఏపీలో కొత్త మద్యం పాలసీ సిద్ధం అవుతోంది. అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం పాలసీ అమలు దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ పాలసీ తయారీ కోసం అన్ని అంశాలను సమగ్రంగా అధ్యయనం చేస్తోంది ఏపీ సర్కార్. దేశంలో ఇతర రాష్ట్రాల్లో మద్యం పాలసీలు ఏ విధంగా ఉన్నాయి.. ఆ పాలసీ వల్ల ఎదురయ్యే సమస్యలు ఏమిటి.. ప్రయోజనాలు ఏమిటి.. ఇలా అన్నింటిపైనా ఫోకస్ పెట్టింది. అలాగే మద్యం విషయంలో అక్రమా లకు తావులేకుండా చేయాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశంగా ఉంది.

**పాత మద్యం బ్రాండ్లు :** ఇప్పటి వరకూ గత ప్రభుత్వం ప్రభుత్వం ద్వారా మద్యం దుకాణలను నిర్వహించేది. ఇకపై కొత్త ఎక్సైజ్ విధానంలో ప్రయివేటు వ్యక్తులకు ఆక్షన్ ద్వారా మద్యం దుకాణాలను కేటాయించనున్నారు. మద్యం దుకాణాల సంఖ్యకూడా పెరిగే అవకాశముంది. నాణ్యమైన బ్రాండ్లు... ఇక ఏపీ ప్రభుత్వం తెచ్చే నూతన ఎక్సైజ్ విధానంలో ధరలు కూడా తగ్గించాలని నిర్ణయించింది. తక్కువ ధరలకే నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేసేలా చర్యలు తీసుకునేలా పాలసీని రూపొందిస్తుంది.

**దుకాణాల నిర్వహణ :** అన్ని నాణ్యమైన బ్రాండ్లను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటుంది. బ్రాంది, విస్కీ, బీరుల్లో గతంలో ఉన్న బ్రాండ్లను ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న బ్రాండ్లను విక్రయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. తక్కువ ధరకు మద్యం అమ్మకాలు చేయడంతో పాటు ఆదాయాన్ని పెంచుకునేలా కొత్త ఎక్సైజ్ పాలసీలో కసరత్తును ప్రభుత్వం చేస్తున్నట్లు తెలిసింది. గత అయిదేళ్ల కాలంలో అందుబాటులో లేకుండా పోయిన ప్రముఖ బ్రాండ్ల మద్యం ఏపీలో తిరిగి అందుబాటులోకి రానుంది.

# లోన్ యాప్‌లతో జాగ్రత్త : హోంమంత్రి అనిత



విజయవాడ – రోజురోజుకూ లోన్ యాప్స్ దారుణాలు శృతి మించిపోతున్నాయి. వెంటపడి మరీ లోన్ ఇస్తామంటూ ఆకర్షణీయమైన ప్రకటనలు. అవి చూసి టెంప్ట్ అయి మిడిల్ క్లాస్ లోన్ తీసుకోవడం ఆ తర్వాత అసలుకు మించి డబుల్ వడ్డీలు కట్టలేక విధిలేని పరిస్థితిలో ఆత్మహత్యలకు పాల్పడటం..లోన్ యాప్ వేధింపులు తరచుగా వార్తలలో కనిపించే దృశ్యాలు. అందుకే ఇటువంటి వాటిని నియంత్రించాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసకునే దిశగా అడుగులు వేస్తోంది. లోన్ యాప్ సంస్థల ప్రకటనలకు ఎవరూ ఆకర్షితులు కావద్దంటున్నారు ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత. ఈ మధ్య లోన్ యాప్ కారణంగా చాలా మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ..అటువంటి పరిస్థితి తెచ్చుకోవద్దంటున్నారు మంత్రి వంగలపూడి అనిత.

**ఆత్మహత్యలు చేసుకోవద్దు ..**

విజయవాడలో నేడు జరిగిన వాకథాన్ అవేర్ నెస్ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, లోన్ యాప్ నిర్వాహకులు ఎక్కువ శాతం మోసకారులే ఉన్నారని హెచ్చరించారు. ..పైగా వీరు పెరిగిన సాంకేతికతను తెలివిగా ఉపయోగించుకుంటున్నారని..కొన్ని సందర్భాలలో ఓటీటీ నెంబర్ తీసుకుని మన బ్యాలెన్స్ ను తెలివిగా దొంగిలిస్తున్నారన్నారు. అసలు డబ్బులు మననుంచి ఎప్పుడో రాబట్టేస్తారని, ఆ తర్వాత. వడ్డీలు, చక్రవడ్డీలంటూ అసలుపై రెండు మూడింతలు వసూలు చేస్తారని పేర్కొన్నారు.. ఎక్కువగా మధ్యతరగతిని టార్గెట్ చేస్తున్నారని అంటూ లోన్ కట్టడం కాస్త లేట్ అయితే చాలు వారి బంధువుల ఇళ్లకు సమాచారం ఇచ్చేస్తున్నారని చెప్పారు. దీనితో అవమానం తట్టుకోలేక కొన్ని సందర్భాలలో రుణదాతలు ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఇకపై ఇలాంటి లోన్ యాప్ లపై ప్రత్యేక దృష్టి పెట్టామని అనిత తెలిపారు. ప్రతి జిల్లాలోనూ సైబర్ సెల్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనుమానిత లోన్ యాప్ లపై సైబర్ సెల్ కు కంప్లయింట్ ఇవ్వొచ్చని..దానిపై దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చారు .

# కొవిడ్ కేసులు పెరుగుతున్నాయ్.. జాగ్రత్త: డబ్ల్యూహెచ్‌వో



అమరావతి : కరోనా మహమ్మారి.. ప్రపంచాన్ని గడగడలాడించిన ఈ వైరస్ నుంచి ఇప్పటికీ కొన్ని దేశాలు ఆర్థికంగా కోలుకోలేదు. మరికొన్ని తీరని నష్టాల్లో కూరుకుపోయాయి. లక్షల మందిని ఈ మహమ్మారి పొట్టన బెట్టుకుంది. మరిన్ని లక్షల మందిని తమ ఆత్మీయులకు దూరం చేసింది. ఎంతోమందికి దీర్ఘకాలిక వ్యాధులను అంటించి పోయింది. ఈ వైరస్ సోకి తగ్గిన కొందరు ఇప్పటికీ పలు రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఇక గత కొంతకాలం నుంచి కరోనా భయం నుంచి బయటపడి సాఫీగా జీవనం సాగిపోతోంది. ఈ క్రమంలో తాజాగా కరోనాపై డబ్ల్యూహెచ్‌ఓ కీలక ప్రకటన చేసింది. మరోసారి కొవిడ్ కేసులు పెరుగుతున్నాయని.. జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. కొన్నివారాలుగా 84 దేశాల్లో తీవ్రత కనిపిస్తోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. తీవ్రత ఎక్కువ ఉండే వేరియంట్లు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించింది. 'కొవిడ్ ఇంకా మనతోనే ఉంది' అన్ని దేశాల్లో వ్యాపిస్తోందన్న డాక్టర్ మరియా ఖర్కోవ్ అన్నారు. ఈ క్రమంలో ప్రజలు చాలా చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# సునీల్, ఆంజనేయులకూ ముందస్తు బెయిల్ లేనట్లే!



అమరావతి : రఘురామకృష్ణరాజుపై కస్టోడియల్ టార్చర్ విషయంలో పోలీసులు వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తున్నారు. కక్షతో అరెస్టు చేశామన్న అభిప్రాయం రాకుండా వారికి ఉన్న న్యాయపరమైన అవకాశాలన్నింటినీ ఖర్చు చేసేసుకున్న తర్వాతనే లోపలికి పంపాలని డిసైడయ్యారు. సీఐడీ డీఎస్పీగా పని చేసిన విజయ్ పాల్‌కు హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించింది. రిటైరైపోయిన ఆయనను ఓఎస్డీగా నియమించిన జగన్ ప్రభుత్వం.. ప్రభుత్వంపై ప్రెస్ మీట్లు పెడుతున్నారన్న కారణంగా దేశద్రోహం కేసు పెట్టించేసింది. ఈ విజయ్ పాలే సీఐడీ అధికారికాగా సమోటోగా కేసు నమోదు చేశారు. ఇప్పుడు ఆయనకు ముందస్తు బెయిల్ రాలేదు., అంటే%ా% ఆయన కేసు పెడితే అరెస్టు చేసుకొచ్చి చిత్రహింసలు పెట్టి చంపాలని చూసిన అప్పటి సీఐడీ చీఫ్ పీవీ సునీల్, ఇంటలిజెన్స్ చీఫ్ సీతారామాంజనేయులకు కూడా ముందస్తు బెయిల్ లేనట్లే. ఇప్పటికే రఘురామ ఈ కేసులో రఘురామ సాక్ష్యాలను రెడీ చేసి పెట్టుకున్నారు. తనను టార్చర్ చేయకపోతే ఆయన ఈ కేసుపై ఇంత గా పట్టుబట్టి ఉండేవారు కాదు., తననుకొట్టింది నిజం కాబట్టి ఆయన చట్టపరంగానే ఆయా అధికారులపై ముందుకెళ్తున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఓ క్రిమినల్ మైండ్ ఉన్న పాలకుడ్ని సంతృప్తి పరచడానికి వీరు చేసిన చర్యల కారణంగా ఇప్పుడు వారు జైళ్లకు వెళ్లబోతున్నారు .

# నదులు లేని 8 దేశాలు – తాగునీరు ఇలా!



అమరావతి : మనిషితో సహా ప్రతి జీవికి నీరు చాలా అవసరం. తగినంత నదులు, సరస్సులు, చెరువులు ఉన్న దేశాలలో ప్రజలు తాగునీటి కోసం కష్టపడాల్సిన అవసరం లేదు. అయితే నదులు లేని చోట్ల ప్రజలకు నీరు అందుతుందని అనుకుంటే వారి పరిస్థితి మరీ కష్టం. నదులు లేని దేశం ప్రపంచంలోనే లేదని మీరు అనుకోవచ్చు. కానీ అది తప్పు. నదులు లేని 8 దేశాలు ఇక్కడ ఉన్నాయి. ఇప్పుడు ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే ఇక్కడ నదులు లేనప్పుడు ప్రజలకు తాగునీరు ఎలా అందుతుంది? ఈ జాబితాలో ఐదో స్థానంలో ఉన్న దేశం పేరు వింటే మీరు ఆశ్చర్యపోతారు.

**సౌదీ అరేబియా** : టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం, అరేబియా ద్వీపకల్పంలో ఉన్న సౌదీ అరేబియా, నదులు లేని అతిపెద్ద దేశాలలో ఒకటి. దేశంలో మైళ్ల ఎడారి ఉంది. ఇదిలావుండగా ఇక్కడి ప్రభుత్వం నీటి నిర్వహణకు మంచి విధానాలను రూపొందించింది. ఈ దేశం సముద్రపు నీటిని తాగునీరుగా మారుస్తుంది. డీశాలినేషన్ ద్వారా 70 శాతం తాగునీరు లభిస్తుంది. అలాగే, ఇక్కడ ఒకసారి వాడిన నీటిని శుద్ధి చేసి మళ్లీ వాడుతున్నారు.

**ఖతార్:** ఈ దేశం ఎంత సంపన్నమైనా నదులను నిర్మించదు. కాబట్టి ఈ దేశం సముద్రపు నీటిని కూడా శుభ్రం చేసి తాగునీటిగా వాడుతోంది. ఖతార్ ప్రపంచంలోనే అత్యధిక తలసరి నీటి వినియోగాన్ని కలిగి ఉంది, కాబట్టి దాని త్రాగునీటిలో 99 శాతం డీశాలినేట్ చేయబడింది.

**యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్:** దేశంలో దుబాయ్, అబుదాబి వంటి ప్రపంచంలోని అత్యంత ధనిక అత్యంత ప్రసిద్ధ నగరాలు ఉన్నాయి. వందలాది మంది కోటీశ్వరులు ఇక్కడ నివసిస్తున్నారు. కానీ ఈ దేశంలో కూడా నదులు లేవు. అందువల్ల సముద్రపు నీటిని శుద్ధి చేయడం ద్వారా మాత్రమే తాగునీరు ఉత్పత్తి అవుతుంది. ఇక్కడి ఫ్యాక్టరీలలో మురికి నీటిని శుద్ధి చేసి వాడుతున్నారు.

**కువైట్:** అరేబియా గల్ఫ్‌కు ఉత్తరం వైపున ఉన్న కువైట్‌లో కూడా నదులు లేవు. ఇక్కడ కూడా సముద్రపు నీటిని శుద్ధి చేసి తాగునీరుగా మారుస్తారు. ఇతర దేశాల మాదిరిగానే ఇక్కడ కూడా డీశాలినేషన్ చేస్తారు.

**మాల్దీవులు :** హిందూ మహాసముద్రంతో చుట్టుముట్టబడిన మాల్దీవులు పూర్తిగా పర్యాటకంపై ఆధారపడిన దేశం. ఈ దేశంలో ఒక్క నది కూడా లేదు. ఈ కారణంగానే మాల్దీవులు అనే పేరు చాలా షాకింగ్‌గా మారింది. అయితే, ఈ దేశం పైన పేర్కొన్న అరబ్ దేశాల వలె సంపన్నమైనది కాదు. దీంతో ఇక్కడ తాగునీటికి తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. అందుచేత, వర్షపు నీటిని నిల్వ చేయడం, ప్లాంట్‌లోని నీటిని శుద్ధి చేయడం మరియు సీసాలలో విక్రయించడం మాత్రమే ఇక్కడ పరిష్కారం.

**బహ్రెయిన్ :** పెర్షియన్ గల్ఫ్‌లో ఉన్న ఒక ద్వీప దేశం, బహ్రెయిన్‌లో సహజ నదులు లేవు, కానీ అనేక రకాల భూగర్భ నీటి వనరులు మరియు స్ప్రింగ్‌లు ఉన్నాయి. అయితే ఈ నీరు తాగడానికి సరిపోకపోవడంతో సముద్రపు నీటిని శుద్ధి చేసి ప్రజల వినియోగానికి సరఫరా చేస్తున్నారు.

**ఒమన్:** అరేబియా ద్వీపకల్పంలోని ఆగ్నేయ తీరంలో ఉన్న ఒమన్‌కు శాశ్వత నది లేదు. అయితే, వర్షాకాలంలో నీరు నిండి నదులు ఏర్పడే లోయలు చాలా ఉన్నాయి. నీటిని పొదుపు చేసేందుకు దేశం వివిధ వ్యవసాయ సాంకేతికతలను అవలంబిస్తోంది.

**వాటికన్ సిటీ:** ప్రపంచంలోనే అతి చిన్న స్వతంత్ర దేశమైన వాటికన్ సిటీలో కూడా నదులు ప్రవహించడం లేదు. దేశం ఇటాలియన్ నీటి సరఫరాపై ఆధారపడుతుంది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# పెరిగిపోతున్న యాష్ పాండ్ నిల్వలు.. ఆదాయం బూడిద పాలు..!

పాల్వంచ: పాల్వంచ కేటీపీఎస్ యాజమాన్యం యాష్ పాండ్ విక్రయాలపై నిరక్ష్యం వహిస్తూ ఆదాయానికి గండికొడుతున్నదనే విమర్శలు వస్తున్నాయి. కేటీపీఎస్ 5, 6దశల ప్లాంట్లలో యాష్ పాండ్ నిల్వలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఇక్కడ ప్రతిరోజు 23వేల మెట్రిక్ టన్నుల బొగ్గును మండించగా 11వేల మెట్రిక్ టన్నుల బూడిద వస్తుంది. ప్రస్తుతం బూడిద టన్నుకు రూ.304 పైనే ధర పలుకుతోంది. ఈ బూడిదను సిమెంట్ ఫ్యాక్టరీలు, ఇటుక బట్టీల వంటి పరిశ్రమలకు విక్రయిస్తూ ఆదాయం పొందాల్సి ఉండగా గత 2017ఏడాది నుంచి నిల్వ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో 5, 6ప్లాంట్ల వద్ద ఏడు కోట్ల బూడిద యాష్ పాండ్ నిల్వలు పేరుకుపోయినట్లు తెలుస్తున్నది. ఆదాయం పెంచుకునే వెలుసుబాటు ఉన్నా కేటీపీఎస్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని స్థానికులు తప్పుపడుతున్నారు. పాల్వంచ కేటీపీఎస్ 5, 6 దశల్లో ప్రతిరోజు బొగ్గు మండించడం ద్వారా వచ్చే బూడిద యాష్ పాండ్ నిల్వలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. 5, 6 దశల్లో కేటీపీఎస్ ప్లాంట్లో ప్రతిరోజు 23వేల మెట్రిక్ టన్నుల బొగ్గును మండించగా 1100 మెట్రిక్ టన్నుల బూడిద వస్తుంది. 23వేల టన్నుల బొగ్గు మండించి విద్యుత్ ఉత్పత్తి అవసరాల కోసం ఉపయోగిస్తారు. ఇలా బొగ్గును మండించే క్రమంలో దాదాపుగా 11వేల మెట్రిక్ టన్నుల బూడిద ఉత్పత్తి అవుతుంది. ఈ బూడిదను సిమెంట్ ఫ్యాక్టరీలు , ఇటుక బట్టీల వంటి పరిశ్రమలకు అమ్మకాలు చేస్తూ కేటీపీఎస్ యాజమాన్యం ఆదాయం సమకూర్చుకుంటుంది. బూడిద టన్నుకు రూ.304 పైనే ధర పలుకుతుంది. అలాంటిది కేటీపీఎస్ నుంచి వచ్చిన ఏడు కోట్ల బూడిద యాష్ పాండ్ నిల్వలు5, 6 దశల ప్లాంట్ల వద్ద పేరుకుపోయి ఉన్నాయి.

**ప్రస్తుతం యాష్ పాండ్ ధరలు**

యాష్ పాండ్ ధరల పట్టికను పరిశీలిస్తే.. 2017 ఏడాదిలో ఉచితంగా ఇచ్చింది. 2018టన్నుకు రూ.10జీఎస్టీతో మొదలుపెట్టి 2019నుంచి 2021 వరకు రూ.65 చొప్పున ఇచ్చింది. 2022లో 100రూపాయల చెల్లించిన వారికి అందజేశారు. 2023 నాటికి తనకు రూ.304పైనే చెల్లించిన వారికి అందజేశారని ఆరోపణలున్నారు. ఇలా ధరలు ఉన్నా.. ఏడు కోట్ల టన్నుల యాష్ పాండ్ నిల్వలు ఉంచి ఆదాయానికి గండి కొడుతున్నారని కేటీపీఎస్ యాజమాన్యంపై విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి 5, 6దశలలో ఉత్పత్తి అవుతున్న యాష్ పాండ్లో ఉన్న ఏడు కోట్ల టన్నుల యాష్ పాండ్ అమ్మకాలు జరిపి, ఆదాయాన్ని మరింతగా పెంచి, ప్రభావిత ప్రాంతాల్లో గ్రామాల అభివృద్ధికి కేటాయింపులు చేయాలని స్థానికులు, నాయకులు కోరుతున్నారు.

# హసీనాకు ఆశ్రయం ఇస్తే ముమ్మందు ఇబ్బందులు: బీఎన్పీ



న్యూఢిల్లీ : బంగ్లాలో ఇంకా అధికారంలోకి రాకముందే అక్కడి ప్రతిపక్ష పార్టీ బీఎన్పీ భారత్ కు పరోక్షంగా హెచ్చరికలు పంపింది. షేక్ హసీనాకు ఆశ్రయం ఇస్తే ముందు ముందు ఇబ్బందులు తప్పవని హింట్ ఇచ్చింది. అసలు భారత్ కు హసీనాకు ఆశ్రయం ఇవ్వడం ఇష్టం లేదని కూడా వ్యాఖ్యానించింది. న్యూఢిల్లీ "మా శత్రువు"కి సహాయం చేస్తే దేశాల మధ్య పరస్పర సహకారం కష్టమని పేర్కొంది. హసీనా అవామీ లీగ్ పార్టీకి బీఎన్పీ కీలక ప్రత్యర్థి. ఉద్యోగాల్లో వివాదాస్పద కోటా విధానంపై తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా హింసాత్మక నిరసనలు రావడంతో హసీనా రాజీనామా చేసి దేశం విడిచి వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. ఆమె సోమవారం బంగ్లాదేశ్ సైనిక విమానంలో ఢిల్లీ సమీపంలోని హిండన్ ఎయిర్ బేస్‌కు వెళ్లింది. నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ మహ్మద్ యూనస్ గురువారం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధిపతిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఢాకాలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ ప్రమాణ స్వీకారం చేయించారు. భారత్ – బంగ్లాదేశ్ పరస్పర సహకారాన్ని కలిగి ఉండాలని, ఆ స్ఫూర్తిని అనుసరించే విధంగా భారత ప్రభుత్వం "అర్థం చేసుకుని ప్రవర్తించవలసి ఉంటుంది" అని ప్రముఖ బీఎన్పీ కార్యకర్త గయేశ్వర్ రాయ్ టైమ్స్ ఆఫ్ ఇండియాతో అన్నారు. బీఎన్పీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు అయిన రాయ్, దాని అత్యున్నత నిర్ణయాధికార సంస్థ, "బంగ్లాదేశ్ – భారత్ పరస్పర సహకారం కలిగి ఉండాలని బీఎన్పీ విశ్వసిస్తుంది. ఆ స్ఫూర్తిని అనుసరించే పద్ధతిలో భారత ప్రభుత్వం అర్థం చేసుకుని, ప్రవర్తించాలి. కానీ మీరు మా శత్రువుకు సహాయం చేస్తే, ఆ పరస్పర సహకారాన్ని గౌరవించడం కష్టమవుతుంది. "మా మాజీ విదేశాంగ మంత్రి (హసీనా ప్రభుత్వంలో) గత ఎన్నికలకు ముందు ఇక్కడ షేక్ హసీనా అధికారంలోకి రావడానికి భారత్ సాయం చేస్తుందని చెప్పారు. షేక్ హసీనా బాధ్యతను భారత్ భరిస్తోంది. భారత్ – బంగ్లాదేశ్ ప్రజలకు ఒకరికొకరు సమస్యలు లేవు. అయితే భారత్ మొత్తం దేశాన్ని కాకుండా ఒక పార్టీని ప్రోత్సహించిందని ఆయన వ్యాఖ్యానించారు. అయితే హసీనా కుమారుడు మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యం పునరుద్ధరణకు తన తల్లి బంగ్లాదేశ్ కు తిరిగి వస్తుందని, దేశంలో అశాంతికి ఆజ్యం పోస్తున్న పాకిస్తాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ ఆగ్రహం వ్యక్తం చేశాడు. 76 ఏళ్ల హసీనా కచ్చితంగా బంగ్లాదేశ్‌కు తిరిగి వచ్చినప్పటికీ, ఆమె "రిటైర్డ్ లేదా క్రియాశీల" రాజకీయ నాయకురాలిగా తిరిగి వస్తారా అనేది ఇంకా నిర్ణయించబడలేదు అని జాయ్ ఓ మీడియా సంస్థకి చెప్పారు. "అవును, ఆమె బంగ్లాదేశ్‌కు తిరిగి రాదని నేను చెప్పింది నిజమే. అయితే దేశవ్యాప్తంగా మా నాయకులు, పార్టీ కార్యకర్తలపై నిరంతర దాడుల తరువాత గత రెండు రోజుల్లో చాలా మార్పులు వచ్చాయి. ఇప్పుడు మేము మా ప్రజలను సురక్షితంగా ఉంచడానికి ఏమైనా చేయబోతున్నాంబీ మేము వారిని ఒంటరిగా వదిలి వెళ్లడం లేదు," అని అతను వార్తా సంస్థతో చెప్పాడు. " అవామీ లీగ్ బంగ్లాదేశ్‌లో అతిపెద్ద పురాతన రాజకీయ పార్టీ, కాబట్టి మేము మా ప్రజల నుంచి దూరంగా వెళ్లలేం. ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడిన తర్వాత ఆమె కచ్చితంగా బంగ్లాదేశ్‌కు తిరిగి వస్తుంది," అన్నారాయన.

# 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం శిలా ఫలకం ధ్వంసం.. వైఎస్ జగన్ పేరు తొలగింపు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో సామాజిక న్యాయంకు నిదర్శనంగా నిర్మించిన 125 అడుగుల ఎత్తైన డిఆర్ అంబేద్కర్ విగ్రహం శిలా ఫలకాన్ని శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో వివిధ దళిత సంఘాల నుంచి నిరసనలు వెల్లువెత్తాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేరును శిలాఫలకం నుంచి తొలగించడం గమనార్హం. సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిన ఈ విగ్రహాన్ని ఈ ఏడాది జనవరిలో జగన్ రెడ్డి ఆవిష్కరించి, ప్రజల సందర్శనార్థం ప్రారంభించారు. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని అధికార ప్రభుత్వం విగ్రహానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్‌సీపీ) ఆరోపించింది. వైఎస్ఆర్‌సిపి నాయకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఈ చర్యను ఖండించారు. గతంలో నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విగ్రహాన్ని స్థాపించడాన్ని వ్యతిరేకించారు. నాయుడు ప్రస్తుత పాలనలో కూడా ఇదే విధమైన దాడి జరిగిందని, దానిని అతను తీవ్రంగా ఖండించదగినదిగా పేర్కొన్నాడు. ఈ ఘటన వెనుక ప్రభుత్వ అండదండలున్నట్లు అనిపిస్తోందని నాగార్జున ఉద్ఘాటించారు. ఇదిలావుండగా, ఇటీవలి ఎన్నికల ఫలితాల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) హింసకు, అక్రమాలకు పాల్పడుతోందని నందిగామ మాజీ ఎంపీ సురేష్ ఆరోపించారు. ప్రభుత్వం నిర్ణయాత్మకంగా వ్యవహరించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వైఎస్సార్‌సీపీ నేతలు హెచ్చరించారు.

# మీ వివరణ తలా తోక లేనిది.. ఏపీ వ్యవసాయ శాఖ మంత్రిపై షర్మిల ఫైర్!




అమరావతి : ఏపీలో విత్తనాల కొరతపై వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు ఇచ్చిన వివరణ తలా తోక లేనిదంటూ ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాల వైఎస్ షర్మిలా విమర్శలు గుప్పించారు. సాగర్ కుడికాలువ కింద రైతులకు విత్తన కొరత లేదని గుండె మీద చెయ్యి వేసుకొని చెప్పగలరా? అంటూ ప్రశ్నలు సంధించారు. పల్నాడు జిల్లాలో కౌంటర్ల దగ్గర రైతుల పడుతున్న కష్టాలు మీకు కనిపించడం లేదా? అంటూ మండిపడ్డారు. సంబంధిత శాఖ మంత్రిగా నేరుగా పరిస్థితి చూసే మాట్లాడుతున్నారా? రాత్రంతా క్యూలైన్లో రైతులను నిలబెట్టడమా మీ %చీణూ% ప్రభుత్వ కట్టుబడి? సంక్షోభం నుంచి సంక్షేమం అంటే కుండపోత వర్షంలో మహిళలను ఇబ్బందులు పాలు చేయడమే కాబోలు! రైతుల గురించి ప్రశ్నిస్తే సమాధానం చెప్పే దమ్ము లేక కుటుంబాన్ని గుంజుతున్నారంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఈ మేరకు వైసీపీ ప్రభుత్వానికి రైతు సంక్షేమం పట్టకనే కదా మీకు పట్టం కట్టింది. జగన్ నిండా ముంచారు అనే కదా 11 సీట్లకు పరిమితం చేసింది. మోసం చేశారు అనే కదా కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. రైతులను వ్యతిరేకించే బీజేపీ తో మీరు కూటమి కట్టి, పక్షపాతిగా ఉంటామని హామీలు ఇచ్చి, గద్దెనెక్కి, ఇప్పుడు వాళ్లను వర్షంలో నిలబెట్టారు. ఇది మీ సర్కారుకి న్యాయమా? అంటూ మండిపడ్డారు. నాట్లు వేసిన 130 రోజుల్లోనే పంట చేతికి వస్తుందని జేజీఎల్ %-% 384 రకం విత్తనాలను కావాలని అడగడం రైతులు చేసిన పాపం అంటారా మంత్రిగారంటూ ఫైర్ అయ్యారు. రైతు అడిగింది ఇవ్వాలని హక్కుగా మేము ప్రశ్నిస్తే.. రెచ్చ గొట్టినట్లు ఎలా అవుతుందో వ్యవసాయ శాఖ మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# బంగ్లాదేశ్ సరుకులు తీసుకుంది, డబ్బులు చెల్లించలేదు, అది కూడా 1200 కోట్లు, గుజరాత్‌లో కలకలం రేపింది



న్యూఢిల్లీ . బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న హింస గుజరాత్‌లోని వ్యాపారులు మరియు వ్యాపారులకు పెద్ద దెబ్బ ఇచ్చింది. బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాకాండతో ఇరు దేశాల మధ్య వాణిజ్యం నిలిచిపోయిన కారణంగా ?1,200 కోట్ల విలువైన గుజరాత్ వ్యాపారవేత్తలు చిక్కుకుపోయారు. ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి, దేశంలో విస్తృత నిరసనల తర్వాత తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, బంగ్లాదేశ్‌లో పరిస్థితి సాధారణమై వాణిజ్యం తిరిగి ప్రారంభమవుతుందని భారతీయ వ్యాపారవేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రియాక్టివ్ రంగులు, రసాయనాలు, పిగ్మెంట్ పేస్ట్, చేనేత ఉత్పత్తులు, %ూా×%లు, మందులు మరియు టైల్స్ గుజరాత్ నుండి బంగ్లాదేశ్‌కు ఎగుమతి చేయబడతాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మరియు ఐరోపాలో మాంద్యం తర్వాత, బంగ్లాదేశ్ రంగులు, రసాయనాలు మరియు మధ్యవర్తుల వంటి వస్తువులకు ముఖ్యమైన మార్కెట్‌గా మారడం గమనార్హం. కానీ, బంగ్లాదేశ్‌లో హింస మరియు ప్రభుత్వ మార్పు మరోసారి వ్యాపారానికి గ్రహణం పట్టింది. ప్రస్తుతం అక్కడ భారత వ్యతిరేక సెంటిమెంట్ కారణంగా బంగ్లాదేశ్ బ్యాంకులు జారీ చేసిన క్రెడిట్ లెటర్లను గౌరవించడం లేదని గుజరాతీ వ్యాపారవేత్తలు ఆందోళన చెందుతున్నారు.

**వాణిజ్యం విలువ 14 బిలియన్ డాలర్లు:** అహ్మదాబాద్ మిర్రర్‌లోని ఒక నివేదిక ప్రకారం, 2023లో భారతదేశం మరియు బంగ్లాదేశ్ మధ్య 14 బిలియన్ డాలర్ల వ్యాపారం జరుగుతుందని గుజరాత్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మాజీ అధ్యక్షుడు శైలేష్ పట్వారీ చెప్పారు. ఇందులో భారతదేశం 12.2 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను ఎగుమతి చేసింది మరియు 1.8 బిలియన్ డాలర్లు దిగుమతి చేసుకుంది. ఈ సంవత్సరం వాణిజ్యం మరింత పెరుగుతుందని అంచనా వేయబడింది, కానీ ఇప్పుడు బంగ్లాదేశ్‌లో రాజకీయ గందరగోళం కారణంగా అది మరుగునపడింది. అయితే త్వరలో పరిస్థితి చక్కబడుతుందని కొందరు వ్యాపారులు కూడా ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బంగ్లాదేశ్ కంపెనీలు సాధారణంగా 15 రోజులు మాత్రమే స్టాక్ ఉంచుతాయని ఆయన చెప్పారు. తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. భారత్‌పై అధికంగా ఆధారపడటం వల్ల బంగ్లాదేశ్ త్వరలో వాణిజ్యాన్ని ప్రారంభించవలసి ఉంటుంది. బంగ్లాదేశ్‌లో అల్లకల్లోలం కారణంగా సూరత్ వస్త్ర వ్యాపారానికి పెద్ద దెబ్బ తగిలింది . దాదాపు రూ.500 కోట్ల వస్త్ర వ్యాపారం దెబ్బతిన్నది. గతేడాది సూరత్ నుంచి బంగ్లాదేశ్‌కు రూ.1200 కోట్ల విలువైన బట్టలు ఎగుమతి అయ్యాయి. సూరత్ నుంచి ప్రతినెలా రూ.500 కోట్లకు పైగా వస్త్రం కోల్‌కతాకు వెళుతుంది. ఇందులో 50 శాతం అంటే రూ.250 కోట్ల విలువైన వస్తువులు బంగ్లాదేశ్‌కు చేరుతున్నాయి. సూరత్ నుండి దాదాపు 700 మంది వ్యాపారులు కోల్‌కతా మీదుగా బంగ్లాదేశ్‌తో వ్యాపారం చేస్తారు. 100 కోట్లకు పైగా వారి చెల్లింపు నిలిచిపోయింది.

# రైల్వే ప్రయాణికులకు బిగ్ అలర్ట్.. విశాఖ-సికింద్రాబాద్ వందేభారత్ షెడ్యూల్‌లో మార్పు..



అమరావతి : విశాఖపట్నం - సికింద్రాబాద్‌ల మధ్య నడిచే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు షెడ్యూల్‌లో అధికారులు స్వల్ప మార్పు చేయాలని నిర్ణయించారు. పెరుగుతున్న ప్రయాణ డిమాండ్‌కు అనుగుణంగా, ప్రయాణీకుల సౌకర్యాన్ని పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా ఈస్ట్ కోస్ట్ రైల్వేస్ తెలిపింది. విశాఖపట్నం-సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ (20833/20834) షెడ్యూల్‌లో స్వల్ప మార్పు చేయనున్నట్టుగా పేర్కొంది. వ్యాపారులు, ప్రయాణికులు, వివిధ సంస్థలు, సంఘాల నుంచి అనేక ప్రాతినిధ్యాలను స్వీకరించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపింది. ప్రస్తుతం విశాఖపట్నం-సికింద్రాబాద్‌ల మధ్య రెండు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. అందులో విశాఖపట్నం-సికింద్రాబాద్-విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ (20833/20834).. ఆదివారం మినహా వారంలోని ఆరు రోజుల పాటు నడుస్తోంది. ప్రతి రోజు ఉదయం 5.45 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి మధ్యాహ్నం 2.15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం 3.00 గంటలకు బయలుదేరి రాత్రి 11.31 గంటలకు విశాఖపట్నంకు చేరుకుంటుంది. అయితే ఈ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 10 నుంచి ఆదివారం కాకుండా, మంగళవారం మినహా వారానికి ఆరు రోజులు నడుస్తుందని వాల్తేరు డివిజన్ రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణీకుల సౌకర్యాన్ని మెరుగుపరచడానికి, పెరుగుతున్న ప్రయాణ డిమాండ్‌కు అనుగుణంగా చేపడుతున్న చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా వెల్లడించారు. సవరించిన షెడ్యూల్ విశాఖపట్నం - సికింద్రాబాద్ మధ్య ప్రయాణించే ప్రయాణీకులకు మెరుగైన కనెక్టివిటీ, ఫ్లెక్సిబిలిటీని అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక, సికింద్రాబాద్ - విశాఖపట్నం - సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ (20707 /20708) గురువారం మినహా వారంలో ఆరు రోజుల పాటు రాకపోకలు సాగిస్తుంది. అయితే ఈ రైలు షెడ్యూల్‌లో ఎలాంటి మార్పు లేదు. ఈ రైలు ప్రతి రోజు ఉదయం సికింద్రాబాద్ నుంచి ఉదయం 5.05 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 1.50 గంటలకు విశాఖపట్నంకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 2.35 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి రాత్రి 11.20 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. అంటే డిసెంబర్ 10 నుంచి విశాఖపట్నం-సికింద్రాబాద్-విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ (20833/20834) మంగళవారం మినహా వారంలో మిగిలిన ఆరు రోజులు రాకపోకలు సాగించనుంది. ఇక, సికింద్రాబాద్ - విశాఖపట్నం - సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ (20707 /20708) ప్రస్తుతం ఉన్నట్టుగానే గురువారం మినహా వారంలో మిగిలిన ఆరు రోజులు సేవలు అందించనుంది.

# ఇకపై ప్రైవేట్ స్కూల్స్‌కు రెండో శనివారం సెలవు..!

అమరావతి : ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు లింగయ్యను ఆగస్టు 8వ తేదీన (గురువారం) హైదరాబాద్‌లో టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ విజరుకుమార్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు జె రమేష్, నాయకులు సాయికిరణ్ కలిసి వినతిపత్రం సమర్పించారు.

**ప్రభుత్వ నిబంధనలను అమలు చేయాల్సిందే..**

తెలంగాణ రాష్ట్రంలోని చాలా ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్‌కు రెండో శనివారం సెలవు ఇవ్వడం లేదని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలన్నీ ప్రభుత్వ నిబంధనలను అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. లేదంటే విద్యార్థులను వాటిలో చేర్చుకోవద్దని పేర్కొన్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయులు విరామం లేకుండా పనిచేస్తున్నారని తెలిపారు. జవాబు పత్రాల మూల్యాంకనం, ఇతర పనులు ఇంటివద్ద కూడా చేస్తారని పేర్కొన్నారు. అధిక సిలబస్, హోం వర్క్ విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండో శనివారం సెలవును ప్రకటించాలని కోరారు. దీనిపై అదనపు సంచాలకులు లింగయ్య సానుకూలంగా స్పందించారనీ, ఉత్తర్వులను జారీ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

**చాలా మంది ఉద్యోగులు..**

సాధారణంగా మన దేశంలో రెండో శనివారం విద్యా సంస్థలు, బ్యాంకులు, ప్రొఫెషనల్ ఇన్‌స్టిట్యూట్స్ పలు కార్పోరేట్ సంస్థలకు సెలవులు ఇస్తుంటారు. ఇది బ్రిటీష్ కాలం నాటి నుంచి వస్తుంది. వీరు ప్రతి నెల రెండో శనివారం ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తుంటారు. రెండు రోజులు సెలవు కావడంతో చాలా మంది ఉద్యోగులు ఎన్నో రకాల ప్లాన్ చేసుకుంటారు. ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు. ఇక విద్యార్థులకైతే రెండు రోజులు పండగే. మరికొంత మంది రెండు వారలు పనిచేసి మానసిక, శారీరక ఒత్తిడికి గురవుతారు. రిలాక్స్ కోసం పర్యాటక ప్రాంతాలకు వెళుంటారు. ప్రతిరోజూ 8 గంటల నుంచి 10 గంటల వరకు పనిచేస్తున్న తమకు శారీక ఒత్తిడితో పాటు మానసిక ఒత్తిడి పెరిగిపోతుందని దీని వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు అంటున్నారు. ఇకపై తమకు కూడా రెండో శనివారం సెలవు ఇవ్వాల్సిందే అని విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు.

**దీని వెనుక ఓ పెద్ద కథే ఉంది..**

ఈ రెండో శనివారం సెలవు వెనుక ఓ పెద్ద కథే ఉంది. 19వ శతాబ్దంలో బ్రిటీష్ ఆఫీసర్ వద్ద ఓ వ్యక్తి నిజాయితీగా పని చేసేవాడు. అతను తన తల్లిదండ్రులకు కలిసేందుకు సెలవు రోజున తన తల్లిదండ్రులను కలిసేందుకు ఊరికి వెళ్లేవాడు. కొన్నాళ్లకు పని ఒత్తిడి కారణంగా ఇంటికి వెళ్లడం మానివేశాడు. దీంతో కొడుకుపై ఉన్న ప్రేమతో తల్లిదండ్రులు బ్రిటీష్ ఆఫీసర్ వద్దకు వచ్చి తమ కొడుకు గురించి చెప్పారు. అది విన్న బ్రిటీష్ ఆఫీసర్ ఆ ఉద్యోగి నిబద్ధత, నిజాయితీకి మెచ్చి ప్రతి నెల రెండో శనివారం సెలవు తీసుకో అని చెప్పాడట. దాన్ని బ్రిటీష్ ప్రభుత్వం అధికారిక సెలవు దినంగా ప్రకటించింది. అప్పటి నుంచి భారత్ లో కొన్ని విభాగాల్లో రెండో శనివారం సెలవు ఇస్తున్నారు.

# పర్వతాలకు ఎస్కలేటర్లు పెట్టేసినా చైనా.. చెత్త ఐడియా అంటున్న నెటిజన్లు?



న్యూఢిల్లీ : అద్భుతమైన పర్వత దృశ్యాలను చూసే అవకాశాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చే ప్రయత్నంలో, చైనాలోని టూర్ ఆపరేటర్లు పర్వత ప్రాంతంలో ఎస్కలేటర్లను ఏర్పాటు చేశారు. ఈ ప్రకృతి అద్భుత దృశ్యాలను కొండ ఎక్కి చూడలేని వాళ్లకి ఇదొక మంచి మార్గం. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు సునాయాసంగా కొండ అంచుకు చేరుకోగలుగుతారు. మరింకేం? అంతా బానే ఉంది కదా అంటే..

**పర్వతారోహణకు అర్థం ఏది?**

ఈ ఎస్కలేటర్లు పర్వతారోహణకు ఉన్న అర్థాన్ని పూర్తిగా పాడు చేస్తాయనేది విమర్శకుల వాదన. కాలి నడకన కష్టంతో కొండ శిఖరాన్ని చేరుకోవడంలో ఉండే సవాళ్లు, సంతృప్తి వేరు. ఇలా ఏ కష్టం లేకుండా పర్వతాలు ఎక్కితే దాని అనుభూతి పొందలేమంటున్నారు ప్రకృతి ప్రియులు. పర్యాటకులకు వచ్చే సంతృప్తికర అనుభవాన్ని ఈ ఎస్కలేటర్లు పాడు చేస్తాయంటున్నారు. అంతే కాకుండా ఆ పర్వతానికి ఉన్న సహజ అందం కూడా ఈ ఎస్కలేటర్ ఏర్పాటు వల్ల పాడైపోయిందట. తిరుపతి కొండ కాలి నడకన ఎక్కడానికి, బస్సులో వెళ్లి దర్శనం చేసుకోడానికి తేడా ఉంది కదా? కష్టపడి చేసుకున్న దర్శనంలో వచ్చే సంతృప్తి వర్ణించలేనిది. ఇక్కడ విమర్శకుల వాదన కూడా అదే.

# Bengaluru Mall Sealed For 7 Days By Karnataka Government; Know The Reason



On Thursday, the Karnataka government ordered the closure of a mall in Bengaluru for seven days following an incident where a farmer was reportedly denied entry due to wearing a 'dhoti' and a white shirt.This incident sparked widespread condemnation from members of the Legislative Assembly across various political parties.G.T. Mall is situated on Magadi Main Road in Bengaluru. The Karnataka government strongly condemned the alleged insult to the farmer, describing it as a clear violation of dignity and self-respect that cannot be tolerated.Urban Development Minister Byrathi Suresh informed the House that he consulted with the BBMP commissioner regarding potential actions. He asserted that the government possesses the necessary authority, and immediate legal actions will be taken against the G.T. World mall. He emphasized that the mall would be closed for seven days.Social Welfare Minister H C Mahadevappa condemned the incident, highlighting the importance of self-respect and dignity for every individual. He assured that the government would take appropriate action.The incident occurred on Tuesday when Fakeerappa, visited the mall with his wife and son to watch a movie at a multiplex. He donned a white shirt and 'panche' (dhoti). According to reports, a security staff member at the mall informed him and his son that entry in a 'panche' was not allowed and asked him to wear trousers instead.Earlier, Assembly Speaker U T Khader had raised the issue in the Legislative Assembly, urging the government to take decisive action.

# After civil engineer, CBI now arrests 4 AIIMS MBBS students

